ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

# 'రాజు - మహిషీ' నవల - సామాజిక వాస్తవికత

**డా.తంగి ఓగేశ్వర రావు**

తెలుగు అధ్యాపకులు,వి వి గిరి ప్రభుత్వ కళాశాల, దుంపగడప,పశ్చిమ గోదావరి జిల్లా

Article Received: 25/06/2025Article Accepted: 28/07/2025 Published Online: 31/07/2025

DOI:10.53414/Sahithyatharangini.2025.2377

**విషయ *సంగ్రహం* :**

*తెలుగు నవలా సాహిత్యంపై రావిశాస్త్రి తనదైన ముద్రవేశారు. దీనికి కారణం అతని నవలలు సామాజిక వాస్తవికతతో తొణికిసలాడటమే. అయన నవలల్లో ఇతివృత్తాలు, పాత్రలు మన చుట్టూ ఉన్న సమాజంలో మనం నిత్యం చూసేవి. వాటిలోని సంఘటనలు మన అనుభవంలోనివి కావడమే. రావిశాస్త్రి 'రాజు - మహిషీ' నవల ఆధారంగా అతని రచనలలో ఇతివృత్తాల నిర్మాణం, పాత్రల చిత్రణ, సామాజిక వాస్తవికత గురించి అధ్యయనం చేయడం ఈ పరిశోధనాపత్రం లక్ష్యం.*

**కీలక పదాలు :** రావిశాస్త్రి, గంగరాజు, రాజమ్మ, భీమసేనరావు, పద్మజ, గిరిజ, రాజు, రంగారావు, భవాని శంకర ప్రసాద్, ముకుందరావు

## 1. ఉపోద్ఘాతం:

రావిశాస్త్రిగా ప్రసిద్ధులైన రాచకొండ విశ్వనాధశాస్త్రి వృత్తి రీత్యా న్యాయవాది, కథా రచయిత, నవలాకారుడు. ఆయన రచనల్లో కూడా న్యాయవాదే. నేటి సమాజంలో నిత్యమూ పై తరగతులవారి అన్యాయాలకు, దౌర్జన్యాలకు గురై చిత్ర హింసలు పడుతున్న దీన, హీన ప్రజల తరపున తన ప్రతి రచనలోను వకాల్తా పుచ్చుకుని సాంఘిక ఆర్థిక న్యాయం కోసం వాదించాడు. సమాజం అట్టడుగు పొరల్లో, అనుక్షణం

భయపడుతూ జీవించే అథోజగత్సహెూదరుల సమస్యలను, వాటివలన కలిగే దుఖాన్ని సూటిగా గుండెలకు నాటేలా చెప్పి, పై జీవితం పట్ల పాఠకుల సానుభూతి కలిగించ గల రచనలు చేశాడు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల మాండలికంలో, అట్టడుగు వర్గాల భాషలో, సొగసుగా, ప్రతిభావంతంగా, ప్రభావవంతంగా, పాఠకుల హృదయాలకు హత్తుకుపోయేలా పదునైన రచనలు చేశాడు.

రావి శాస్త్రి నారాయణమూర్తి, సీతాలక్ష్మి దంపతులకు 1922, జూలై 30న శ్రీకాకుళంలో జన్మించాడు. వీరి స్వస్థలం అనకాపల్లి దగ్గర తుమ్మపాల గ్రామం. ఈయన తండ్రి న్యాయవాది, తల్లి సహితీకారిణి.

రావి శాస్త్రి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి తత్త్వశాస్త్రంలో బీ.ఏ (ఆనర్స్) చదివి, మద్రాసు యూనివర్సిటీ నుండి 1946లో లా పట్టభద్రుడయ్యాడు. తన పితామహుడైన శ్రీరామమూర్తి వద్ద న్యాయ వృత్తి మెళుకువలు నేర్చుకొని, 1950లో సొంత ప్రాక్టీసు పెట్టుకున్నాడు. ఆరంభంలో కఠోర కాంగ్రేసువాది అయినా 1960లలో మార్క్సిష్టు సిద్ధాంతాలచే ప్రభావితుడయ్యాడు.

1947 ప్రాంతంలో న్యాయవాది వృత్తిని స్వీకరించగానే శ్రీకాకుళం, విశాఖ జిల్లాల జన జీవితాన్ని విస్తృతంగా పరిశీలించసాగాడు. పట్టణ జీవితంలో వస్తున్న పెనుమార్పులను గమనించాడు. గురజాడ అప్పారావు, శ్రీపాదల తరువాత మాండలిక శైలిని ఆయనంత ఎక్కువగా వాడిన వారు లేరు. అమానుషత్వం పెరుగుతున్న సమాజంలో గిలగిలలాడే వారి ఆరాటాలను తన రచనలలో చిత్రించాడు. రావిశాస్త్రి కథా కథన పద్ధతి చాలా పదునైనది, కాపీ చేస్తే తప్ప అనితరసాధ్యం.

తెలుగు నవలా ప్రపంచంలో విజయవంతమైన, ప్రయోగాత్మక నవలల్లో రావిశాస్త్రి రచించిన అల్పజీవి మిక్కిలి ఎన్నదగినది. జేమ్స్ జాయిస్ 'చైతన్య స్రవంతి' ధోరణిలో వచ్చిన మొదటి తెలుగు నవల ఇది. జేమ్స్ జాయిస్ రచనా పద్ధతిని మొదటిసారిగా తెలుగు కథలకు అన్వయించినది కూడా రావిశాస్త్రినే. ఇది ఆయన మొట్టమొదటి నవల. ఈ నవలను ఆయన 1952లో రచించాడు. తరువాత రాజు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

మహిషీ, రత్తాలు-రాంబాబు అనే రెండు అసంపూర్ణ నవలల్ని రచించాడు. ఈయన జీవిత చరమాంకంలో ఇల్లు అనే నవలను రచించాడు. అయితే ఈయన రచించిన నవలల్లోకెల్లా ఈ అల్పజీవి నవలనే ఉత్తమమైన నవలగా విమర్శకులు భావించారు. ఆయన నవలల్లోకెల్లా అత్యధిక ప్రజాదరణ పొందిన నవల కూడా ఇదే.

ఆంధ్రలో మద్యపాన నిషేధ చట్టం తెచ్చి పెట్టిన అనేక విపరిణామాలను చిత్రిస్తూ ఆయన అద్భుతంగా రాసిన ఆరుసారా కథలు తెలుగు కథా సాహిత్యంలో ఒక విప్లవాన్ని సృష్టించి అందరిని ఆలోచింపజేశాయి. అధికార గర్వానికి ధనమదం తోడైతే పై వర్గం వారు ఎటువంటి దుర్మార్గాలు చేయగలరో ఆయన నిజం నాటకంలో వ్యక్తం చేసాడు.

రావిశాస్త్రి గారి ఇతివృత్త నిర్మాణ సామర్థ్యానికి, పాత్రల చిత్రణకు, సామాజిక వాస్తవిక చిత్రణకు ప్రతీక అతని నవలలు. 'రాజు-మహిషి' నవల ఇతివృత్తం, పాత్రలు సర్వకాలికం. ఇప్పటికి మన చుట్టుప్రక్కల ఇటివంటి సంఘటనలు, వ్యక్తులు కనిపిస్తూనే ఉంటారు.

1. **రాజు-మహిషి - ఇతివృత్తం :**

ఈ నవల 1966 లో 'జయశ్రీ' మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురితమై, 1971లో న్యూస్టూడెంట్స్ బుక్ సెంటర్ వారి పేర పుస్తకంగా వెలువడింది. 'రాజు-మహిషి' ని వెంపటాపు సత్యనారాయణ, ఆదిభట్ల కైలాసం, సుబ్బారావు పాణిగ్రాహి, పంచాది కృష్ణమూర్తి, పంచాది నిర్మల, తామాడ గణపతి గార్లకీ, నరుడో భాస్కరుడికీ, డబ్బీరు నాగభూషణ పట్నాయక్లకు అంకితమిచ్చారు.

గంగరాజు భార్య అమ్మవారు జబ్బు వలన చనిపోతుంది. గంగరాజు మరదలు రాజమ్మ. అతనికి సొంత మరదలు కాదు. భార్య సవతి చెల్లెలు. ఈమె బుగత, పోలీసు చేతుల్లో నలిగినాక, బావ ఇంటికి చేరింది. అక్క చనిపోయిన నాలుగోరోజు నుండే మరదలు రాజుకి భార్యగా స్థిరపడి, అన్నవరం దేవాలయంలో వాళ్ళిద్దరూ

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

పెళ్ళిగూడ చేసుకున్నారు. రాజు జీవితం ఇక్కడ నుండి మలుపు తిరిగింది. పాల వ్యాపారంతో బాగా డబ్బు సంపాదిస్తాడు. ఒక కొడుకు ఒక కూతురు పుడతారు.

చైర్మన్ భీమసేనరావుకి ఏకైక కుమార్తె పద్మజ. ఆమెని 'మిస్ ప్రేమ' అని కూడ పిలుస్తారు. చాలా అందంగా ఉంటుంది. ప్రేమ విపరీతమైన అసహనంగా ఉన్న పరిస్థితిలో అపురూప బొమ్మలా వుండే గిరిజ వాళ్ళ ఇంటికి వస్తుంది. గిరిజ, పద్మ ఇద్దరు క్లాస్మేట్స్. ఆరోజు పద్మ పుట్టినరోజు. తన ప్రేమికుడు వస్తానన్న సమయానికి రాకపోయేసరికి ఆమె చాలా కోపంగా ఉంటుంది.ఆ సమయంలో రంగారావు అనే వన్సైడ్ పద్మ ప్రేమికుడు అక్కడకు వచ్చి గిరిజతో పిచ్చాపాటి మాట్లాడతాడు.

రంగారావు మందుల భీముడి ఏకైక ముద్దుల కొడుకు. ప్యారీసోనా కంపెనీలో పనిజేసే రంగారావు పద్మకి బంధువు. భవాని శంకర్ ప్రసాద్ కి, రాజమ్మకి మధ్య జరిగిన గేదెల గొడవ చెప్పి, ఆ తరువాత ముగ్గురూ కలిసి కారులో బయలు దేరారు. 'కౌంటర్ఫీట్ లవ్' సినిమాకి పద్మ, రంగారావు వెళితే, గిరిజ సినిమాకి వెళ్ళకుండా ప్రసాద్ కోసం ఆసుపత్రికి వెళుతుంది.

శాంతమ్మ భవాని శంకర్ ప్రసాద్ తల్లి. అతి చిన్న వయసులో పెళ్లైంది. కటిక దారిద్ర్య కుటుంబంలోని అత్త మామలను, భర్తని, మరిదిని తలచుకొని బాధపడుతుంది. హోరుగాలి వర్షంలో తడిసి ముద్దైపోయి ఆమె భర్త ఇంటికి చేరాడు. ఆ వర్షంలో తడిసి రావటం వల్ల, అనారోగ్య కారణంగా శాంతమ్మ భర్తకి జ్వరం వస్తుంది. శాంతమ్మ విపరీత దుఃఖంతో తన భర్త ఆరోగ్యం కుదుట పడాలని భగవంతుణ్ణి తీవ్రంగా ప్రార్థిస్తుంది. ఆసమయంలో తలవని తలంపుగా శాంతమ్మ ఆడపడచు భర్త అక్కడికి వచ్చాడు. అతను డాక్టరు. కానీ శాంతమ్మ భర్తకి వట్టి జ్వరమే కాదని, అతిభయంకరమైన జబ్బు ఉందని వైద్య పరీక్ష ద్వారా నిర్ధారిస్తాడు అతని డాక్టరు బావ. ఏదో శక్తి ఆవహించిన వాడిలా జోరున కురుస్తున్న వర్షంలోకి పరుగులు తీస్తాడు శాంతమ్మ భర్త. తెల్లవారి చూసేసరికి శాంతమ్మ భర్త శవం చెరువులో తేలుతుంది. భర్త చనిపోవటంతో శాంతమ్మ పుట్టింటికి వెళ్ళిపోతుంది. ఆ తరువాత శాంతమ్మ అత్తమామలు కొద్ది నెలల తేడాతో చనిపోతారు. ఆమె మరిదిగూడ ఇల్లు వదిలి

ఎటువెళ్ళాడో తెలియదు. భర్త పోయేప్పటికి శాంతమ్మకి పద్నాలుగేళ్లు అప్పుడే నిండాయి. మరో ఆర్నెల్లకి ఆమెకి మగబిడ్డ జన్మించాడు. ఆ పిల్లవాడే భావానీ శంకర్ ప్రసాద్. పద్మజ కాలేజీలో ప్రేమ గురించి ఇచ్చిన ఉపన్యాసంతో పద్మ 'మిస్ ప్రేమ'గా స్థిరపడిపోయింది.

హెడియా పద్మజకి బంధువు. మందుల భీముడి కూతురు. హెడియాకి ఫ్యాషన్లు, పిక్నిక్ లంటే బలే సరదా. హెడియా బృందం, పద్మ, ఆమె స్నేహితులు అందరూ కలసి పిక్నిక్కి వెళతారు. ప్రేమ, హెడియాలు నిలుచున్న యాభై గజాల దూరంలో రెండు భయంకర పాములు పడగలు విప్పిమరీ నిలుచుంటాయి. వాటికి భయపడి హెడియా అక్కడ నుండి పరిగెత్తుకు వెళ్ళిపోతుంది. ఆ పాముల ప్రమాదం నుండి భవానీ శంకర్ ప్రసాద్ ప్రేమనీ అమాంతంగా తన దగ్గరకు లాక్కొని రక్షిస్తాడు. ఆనాటి నుండి వాళ్ళిద్దరూ ప్రతి ఆదివారం హాపీవాలీకి వెళ్ళి కలుసుకుంటుంటారు. ఈ జరిగిన విషయాలన్నీ సినిమా హాలులో రంగారావుతో సినిమా చూస్తూ మిస్ ప్రేమ గుర్తు చేసుకుంటుంది. తనపుట్టిన రోజు నాడు తన ప్రేమికుని తండ్రికి పరిచయం చేద్దామనుకుంటే అతను ఆలస్యంగా రావటం వలన అది వీలు పడలేదు. సినిమా నుండి ప్రేమ, రంగారావులు ఇల్లు చేరేసరికి ప్రేమ తండ్రి యాక్సిడెంట్కి గురై బెడ్మీద ఉంటాడు.

కౌన్సిలర్ భీమసేనరావు(మందుల భీముడు) పద్మజకి ఆమె తండ్రి యాక్సిడెంట్ గురించి చెప్తాడు. పద్మజ రంగారావులు ఛైర్మన్ భీమసేనరావు పరిస్థితిని తెలుసుకోవడానికి మేడమీదికి వెళతారు. రంగారావు, పద్మజ భీమసేనరావు దగ్గర కెళ్ళినప్పుడు అక్కడ పద్మజ పెద్దమ్మ విశ్వమోహిని ఆమె తండ్రి ప్రక్కనే ఉంటుంది. విశ్వమోహిని చాలా విలక్షణమైనవ్యక్తి. పెద్ద ఆస్తిపరురాలు. వ్యసనపరుడైన విశ్వమోహిని భర్త పిల్లలు లేకుండానే చనిపోతాడు. వీళ్ళ తండ్రి పురుషోత్తం సాధుస్వభావి. తన దగ్గర చిరకాలంగా పనిచేసిన బంట్రోతు చనిపోతే పురుషోత్తం ఆ బంట్రోతు కొడుకుని బి.ఏ. వరకు చదివించి, ఆ కుటుంబాన్ని ఆదుకుంటాడు. కానీ శ్యామల ఆ కుర్రవాణ్ణి ప్రేమించి పరిధులు దాటిందని తెలియగానే పురుషోత్తం ఆ

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

కుర్రవాణ్ణి అంతం చేయిస్తాడు. శ్యామలని భీమసేనరావు కిచ్చి పెళ్ళి చేస్తారు. పెళ్ళి సమయంలోనే 'ఈ రోజు నుంచి తొమ్మిది మాసాలలోపు నా శవాన్ని మీరు చూస్తార' ని చెప్పి చెప్పినట్టుగానే శ్యామల పద్మజకి జన్మనిచ్చి ఈ లోకం నుండి శాశ్వతంగా దూరమవుతుంది. భీమసేనరావు ఉన్నత శిఖరాలనధిరోహించటానికి చాలా వరకు ప్రేరణ విశ్వమోహినియే. విశ్వమోహిని పద్మజ సంరక్షణ బాధ్యతను చేపట్టింది. పద్మజ తాత తన ఆస్తిలో సగభాగం పద్మజ పేర పెట్టి, ఆ ఆస్తికి చైర్మన్ని సంరక్షకుడిగా నియమిస్తాడు. విధవరాలైన విశ్వమోహిని ఎవరి దగ్గర ఉండటానికి ఇష్టపడక పద్మజతో పాటు చైర్మన్ గారింట్లోనే ఉంటుంది.

అగ్గిపెట్టెల వ్యాపారంతో ప్రారంభమైన భీమసేనరావు వ్యాపార జీవితం పంచదార ఫ్యాక్టరీతో, బ్యాంక్ డైరెక్టర్ పదవులతో, మూడుసార్లు పురపాలక సంఘం చైర్మన్ పదవితో పురప్రముఖుడి స్థానానికి ఎదిగింది. ఆయన్ని పరిక్షించిన డాక్టరు ఆసుపత్రిలో అడ్మిట్ చేస్తే బాగుంటుందనే సరికి, ఆ మాట విన్న పద్మజకి హిస్టీరియా వస్తుంది. మరుసటి రోజు తండ్రిని చూడటానికి పద్మజ ఆసుపత్రికి వెళుతుంది.

రంగారావు విలాస పురుషుడు. అతని తండ్రి చైర్మన్ కూతురు తన కోడలైతే బాగుండునని కలలు కంటున్నాడు. ఈ భీమసేనరావుని అందరూ మందుల భీముడంటారు. మందుల షాపు సంబంధం వలన అతనికి మందుల భీముడని పేరొచ్చింది. ఎలక్షన్లో నిలబడి కౌన్సిలర్ కావటం అతని అదృష్టం. అక్కడ నుంచి అతని జీవితం కొత్త మలుపు దిరిగింది. "సిగ్గు దైవభీతి లజ్జ పాపభీతి విడిచి పెట్టిన మార్గమే భాగ్యలక్ష్మికి దగ్గర మార్గం"[1] అని బోధపరచుకున్నాడు. భీముడు కాళ్ళ రాధతో సరసం జోరుజేశాడు. కౌన్సిలర్ అయినాక భీముడికి చాలా మంది స్త్రీలతో సంబంధం ఏర్పడిందని భావించిన రాధ, తన కూతురు మంగని చేసుకోమని కోరేసరికి భీముడు ఆసాకుతో ఆమెను విడిచిపెడతాడు. అయితే అంతకు ముందే మంగ జీవితాన్ని భీముడు కాటేశాడు. రాధ చనిపోతుంది. రాధ చనిపోయినందుకు భీముడు చాలా దుఃఖిస్తాడు. మంగకి వేరే ఉద్యోగం దొరికేలా అతను ప్రయత్నించాడు. చైర్మన్ వదిన మీద గూడా భీముడు కన్నేశాడు. పద్మజ తన కోడలైతే అర్ధవెయ్యి నూట పదహార్లు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

వేస్తానని ఇంటికి వెలుతూనే దేవుడికి మొక్కుతాడు. కానీ విచిత్రమేమంటే అదే సమయానికి అదే కారణానికి అంతడబ్బునే దేవుడికి మొక్కుకుంటాడు అతని కొడుకు రంగారావు గూడా. తండ్రీ కొడుకులది ఒకే బాట.

వాళ్ళ ఇంటికి వెళ్ళేదోవలో రాజమ్మ గేదెల బాధ మాత్రం ఎవరికీ తప్పటం లేదు. అదేమంటే ఆ రాజమ్మేమో భీముడికి ముఖ్య సపోర్టర్. భవానీ శంకర్ ప్రసాద్, రాజమ్మ గేదెల విషయంలో కంప్లెయింట్ ఇవ్వటానికి కొంత మేర లోపాయికారిగా రంగారావు సపోర్టుగూడా ఉంది.

పద్మజ, తన స్నేహితుడు ప్రసాద్ ఇద్దరూ ప్రేమించుకున్నారనే విషయం కమల, హెడియాల ద్వారా తెలుసుకున్న రంగారావు పద్మజ మీద కుతకుతలాడతాడు.

రంగారావు, రామారావుతో స్నేహం చెయ్యడానికి ముందు సద్భక్తుడిగా ఉండేవాడు. రామారావు, రంగారావు పనిజేస్తున్న కంపెనీలోనే స్టెనోగా చేరాడు. రామారావు కంపెనీ ఉద్యోగులతో గమస్తాల సంఘాన్ని స్థాపించాడు. ఆయన నాస్తికుడు. రంగారావు ఉద్యోగం పర్మనెంటు కావటానికి రామారావే కారణం.

నాలుగు రంగు పెన్సిళ్ళు ఇంటికి తీసుకెళుతూ రంగారావు కంపెనీ వాళ్ళకు పట్టుబడి ఉద్యోగం నుండి సస్పెండు అవుతాడు. రామారావుతో స్నేహం వల్లే ఇలా జరిగిందని తండ్రీ, కూతుళ్ళు రంగారావుని మందలిస్తారు. రంగారావులో మళ్ళీ దైవభక్తి చిగురించేలా తండ్రి చివాట్లేశాడు. ఉద్యోగుల ఎలక్షన్ లో రామారావుకి గాకుండా కృష్ణరావుకి సపోర్టు చెయ్యమని భీముడు కుమారుడికి నూరిపోశాడు. మన బాగుకోసం ఎదుటివాడు ఏమైపోయినా మనం పట్టిచ్చుకోగూడదని భీముడు కొడుక్కి బోధజేశాడు. ఈ ప్రభావంతో రంగారావు కృష్ణారావుని బలపరుస్తాడు. రెండు ఓట్ల తేడాతో రామారావు ఎలక్షన్లో ఓడిపోవటం, ఉద్యోగం నుండి సస్పెండు కావటం, టీ.బీ.రోగం - వీటితో సతమతమవటం అన్నీ జరిగిపోతాయి.

రంగారావు మేనేజ్మెంట్ వారి పక్షం జేరీ ఆర్థికంగా బలబడటమేగాక, కంపెనీ ఫుట్ బాల్ టీమ్ మేనేజరవుతాడు. ప్రేమ, ప్రసాద్ ల ప్రణయవిహార వార్త రంగారావుకి

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

కంట్లో నలుసుగా బాధపెడుతుంది. అసలే ప్రసాద్ మీద కోపంగా వున్న గేదెల రాజమ్మకి రంగారావు మరి కాస్త ద్వేషం పాలు ఎక్కించి వాళ్ళిద్దరూ తీవ్రంగా గొడవపడేలా చేసి తన ఉక్రోషాన్ని కొంత వరుకు అణుచుకుంటాడు.

బంగారి కిళ్ళీకొట్టు దగ్గర అమ్మలు, ఆడారి ఆదినారాయణ, పీనుగ్గుమస్తా చేరి ఊళ్ళో కబుర్లన్నీ ఏకరువు పెడుతుంటారు. బంగారి మంచి అందచందాలతో మెరుస్తు ఉంటుంది. వీరుడిగా మరణించిన పెద్దప్పల స్వామి భార్య బంగారి. రాజమ్మకి, కమ్మలింటిరాజు(భవాని శంకర్ ప్రసాద్)కి గేదెల విషయంలో గొడవ జరిగింది. సూడి గేదె దెబ్బతిని గేదె ఈని దూడ చచ్చేసరికి రాజమ్మ అగ్గిమీద గుగ్గిలం అయిపోయింది. రాజమ్మ గేదెలు కట్టేసుకునే దగ్గర్లో భవానీ ప్రసాద్ కమ్మలపాక వేయడంతో, రాజన్మకి ప్రసాద్ కి గొడవలు ప్రారంభమవుతాయి.

పీనుగ్గుమస్తా తోటి గుమస్తాలతో రాజమ్మ, గంగరాజు గుంపు కమ్మలింటి రాజును ఎలా చితక బాదారో అ సన్నివేశాన్ని వివరంగా చెపుతాడు. కమ్మలింటి రాజు బంగారి కొట్టు దగ్గరకొచ్చిన సమయంలోనే "పెయ్యసచ్చింది. ఏటి సంజాసీ సెప్తాడో అడగండెదవ"[2] నని అరుసుకుంటూ అసిరెమ్మలా రాజమ్మ నానా రభస జేస్తుంది. తన కొట్టు దగ్గర గొడవ జరగటానికి వీల్లేదని బంగారి రాజమ్మతో గొడవపడుతుంది. అంతలో "ఏయ్ అమ్మీ" అనే సంబోధనతో రాజు మాటాడేప్పటికి రాజమ్మ రెచ్చిపోతుంది. రాజమ్మ, బంగారి విపరీతంగా పోట్లాడుకుంటారు. అమ్మలు కమ్మలింటిరాజు తప్పులేదని, ఆ బాబు గేదని కొట్టలేదని వత్తాసు పలుకుతుంది. రాజమ్మ అమ్మలు పీక నొక్కేస్తుంది. గంగరాజు అడ్డుపడి, రాజమ్మ చేతిపై బలంగా కొట్టి అమ్మలను విడిపించటానికి ప్రయత్నిస్తాడు. కానీ అదే సమయంలో కమ్మలింటి రాజు ఒక్క ఉదుటున రాజమ్మను బలంగా వెనక్కితోసేసి అమ్మల్ని కాపాడతాడు. ఇక దీంతో యుద్ధం ముదిరి అందరు కలిసి రాజును చితకబాదుతారు. బంగారి, అమ్మలు రాజుని అసుపత్రిలో చేరుస్తారు,

నల్ల నర్సు అని పిలవబడే మంగ భీమసేనరావుకి ఆసుపత్రిలో సపర్యలు చేస్తుంటుంది. భీమసేనరావు యాక్సిడెంట్ గురించి పేపర్లో వచ్చేసరికి, ఆ విషయానికి

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

పొంగి పోతుంది 'మిస్ ప్రేమ'. విశ్వమోహినీ గూడా ఆనందిస్తుంది. తండ్రికి యాక్సిడెంట్ జరిగిన దగ్గర నుంచి ముఖ్యమంత్రి మొదలుకొని ప్రిన్సిపాల్, తన క్లాస్మేట్స్ వరకు ఆయనకు సానుభూతి తెలుపుతూ ఉంటే పద్మజకి చాలా ఆనందం వేస్తుంది.

భవాని శంకర్ ప్రసాద్ ని ప్రేమ ముద్దుగా 'భానీ' అని పిలుస్తుంది. భానీ గరించి ఆలోచిస్తూ ఆసుపత్రికి వెళుతుంది ప్రేమ. ఆసుపత్రిలో రాధ కూతురు నర్సు మంగ పద్మజతో చాల సేపు ఎకసెక్కాలాడి, భవాని శంకర ప్రసాద్ రాజమ్మ, గంగరాజులతో గొడవపడి దెబ్బలుతిని ఆసుపత్రి పాలయ్యడని, నీవుగానీ ఆ భవాని శంకర్ ప్రసాద్ దగ్గరకు వెళ్ళకపోతే ఆ గిరిజకే అతను సొంతమవుతాడని చెప్పి, ప్రేమ వెంటనే భవానీ శంకర్ ప్రసాద్ ని కలుసుకోనేలా చేస్తుంది. ప్రేమ భానీ దగ్గరకు వెళ్ళేసరికి గిరిజ అతని ప్రక్కనే కనిపిస్తుంది. ఈ సన్నివేశాన్ని జూసి ప్రేమ కలవర పడుతుంది.

భనానీ శంకర్ ప్రసాద్ కి దెబ్బలు తగిలి ఆసుపత్రిలో చేరిన నాటి నుండి గిరిజ అతని దగ్గరే ఉంటుంది. కాలేజీ కూడా మానేసింది. గిరిజ తండ్రి డిప్యూటీ తాశీల్దారుగా పనిజేసి చనిపోయాడు. ఒకరోజు భవానీ శంకర్ ప్రసాద్ పాతికరూపాయల అత్యవసరమై రాత్రి పూట గిరిజ వాళ్ళ తలుపుతడతాడు. గిరిజ అతికష్టం మీద తల్లిని నిద్రలేపి, పాతిక రూపాయలు అత్యవసరమై ప్రసాద్ మన ఇంటికొచ్చాడని గిరిజతల్లికి చెబుతుంది. కాని గిరిజ తల్లి వర్ధనమ్మ డబ్బులు లేవని అబద్ధం ఆడుతుంది. డబ్బులున్నసంగతి గిరిజ గుర్తుచేసినా డబ్బులు ఇవ్వకుండానే ప్రసాద్ ని పంపిస్తుంది. పరాయివ్యక్తి ముందు డబ్బుల విషయంలో కూతురు మాట్లాడిన మాటలు వర్ధనమ్మకు కష్టం కలిగించాయి. గిరిజకి పెళ్ళి చేయ్యాలని నిశ్చయించుకుంది.తన తల్లి ప్రసాద్ కు డబ్బులు ఇవ్వకుండానే పంపించినందుకు గిరిజ చాల కలత పడుతుంది.

"రాత్రి అతన్తో నువ్వు అబద్ధం చెప్పేవు. పెట్లో నిజంగా డబ్బుంది. ఈ అవమానం నేను భరించలేను. పాతిక రూపాయలూ పట్టుకువెళ్ళి తనకి ఇస్తున్నాను"[3] అని గిరిజ చీటి రాసి ఇల్లు వదలి వెళ్ళిన సంగతిని గ్రహించిన వర్ధనమ్మ గిరిజని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

చెడామడా తిడుతుంది. వర్ధనమ్మ హడావుడి జేస్తుంది. ఇంతలో గిరిజ తిరిగి ఇంటికొస్తూ తీసుకెళ్ళిన డబ్బులు గూడ వెనక్కి తెస్తుంది. తాను ఆలస్యంగా డబ్బులు తీసుకెళ్లటం వలన అక్కడ నిండుప్రాణం బలైపోయిందని తను పాపాత్ముకారాలునని విలవిల్లాడుతుంది.

ముకుందరావు బాగా స్థిరపడిన ప్లీడరు. ముండమోసిన మరదలతో హాయిగా కాలక్షేపం జేస్తున్నాడు. కమ్మలింటి రాజుతో గేదల గొడవ జరిగి, అతను ఆసుపత్రి పాలైనాక గంగరాజుని పోలీసులు అరెస్టు చేస్తారు. రాజమ్మ కౌన్సిలర్ భీమసేనరావుని వెంటబెట్టుకొని అర్ధరాత్రి ముకుందుడి ఇంటికి వస్తారు. అతని మరదలు ప్లీడరు బావని నిద్రలేపుతుంది. రాజమ్మ గత జీవితంలో జరిగిన కొన్ని పొరపాట్ల వలన పోలీస్ స్టేషన్లోని హెడ్డుకీ ఆమెకీ మరీ గొడవ ఎక్కువైందని, ఆ కోపంతో ఆ హెడ్డుగాడు కమ్మలింటి రాజు కేసుని అడ్డుబెట్టుకొని గంగరాజుని జైల్లో వేశాడని మందుల భీముడు చెప్తాడు. రాజమ్మ చేతికి తగిలిన గాయానికి పిడతల డాక్టరు చేత కట్టు గట్టించుకొని, అతని సలహా పై ఎక్సరే కోసం ఆసుపత్రికి వెళ్ళినట్టు తతంగం నడిపించమని ముకుందుడు సలహా ఇస్తాడు. ప్రస్తుతానికి ఈ ఐదొందలు తీసుకొని తమని ఒడ్డున వెయ్యమని, ఆ తరువాత మళ్ళీ కనిపిస్తానని రాజమ్మ ముకుందుడికి మనవిజేసుకుంటుంది.

ప్లీడరు ముకుందరావు సలహాపై రాజమ్మ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన సంఘటన, గాయాలతో భవానీ శంకరుడు ఆసుపత్రి పాలైన సంగతి, ముకుందుని క్రిమినల్ సివిల్ కేసుల ప్రాక్టీసు - ఈ సమాచారమంతా మేజిస్ట్రేటుకి అందింది. ముకుందుని జూనియర్ చిట్టిబాబు గంగరాజు బెయిలు విషయమై కోర్టులో వాదిస్తాడు. ప్రభుత్వంతో తీవ్రమైన పోరాటం జరుపుతున్న సంజకెంజాయి పార్టీ సభ్యులతో చిట్టిబాబుకి పరిచయముంది.

మేజిస్ట్రేటు గంగరాజుకి పదిహేను రోజులు రిమాండు ఆర్డరు వేస్తాడు. చిట్టిబాబు కోర్టులో అవమానానికి గురవుతాడు. తన జూనియర్ కి జరిగిన అవమానం తనకు జరిగినట్టు తన వృత్తికి దెబ్బతగిలినట్టు ముకుందుడు బాధపడతాడు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

మందుల భీముడు గంగరాజు బెయిలు గురించి బాబ్రూముకి వెళతాడు. అక్కడ ఈ లోకంలో డబ్బుకి తప్ప మరి దేనికీ విలువనియ్యని లాయర్ సూర్యచంద్రారావును కలుస్తాడు. ముకుందుడు తన జూనియర్ చిట్టిబాబుకి జరిగిన అవమానం గురించి బార్ ప్రెసిడెంట్, ఇతర సీనియర్ లాయర్లతో మంతనాలు జరుపుతాడు. వాళ్ళవాళ్ళ స్వార్థాల్నిబట్టి నలుగురు సీనియర్లు ముకుందుడితో చెయ్యికలుపుతారు. అయితే మేజిస్ట్రేటుపై నిరసన తీర్మానం ప్రవేశ పెట్టటానికి ఎవరూ ముందుకు రారు.

బార్ ప్రెసిడెంట్ రాజశేఖరం మేజిస్ట్రేటు మీద నిరసన తీర్మానం ప్రవేశ పెట్టటానికి సమ్మతించలేదు. దీంతో ముకుందుడు మందుల భీముణ్ణి రంగంలోకి దింపాడు. మందుల భీముడు రాజశేఖరాన్ని బాగా ప్రశంసించి, ఛైర్మన్ భీమసేనరావు తనకు బావమరిదని, అయన పంపితే తను వచ్చానని నమ్మబలుకుతాడు. కమ్మలింటి రాజుతో ఛైర్మన్ గారి అమ్మాయి ప్రేమ వృత్తాంతం సవివరంగా జెప్పి, ఆ రాజాగాడి పనిబట్టమని గంగరాజుకు ఆజ్ఞలు జారీ కావటం వలన గంగరాజు వాణ్ణి చితకబాదాడని, కాబట్టి గంగరాజుని తప్పని సరిగా రక్షించమని ఛైర్మన్ గారు చెప్పారని భీముడు బార్ ప్రెసిడెంట్ ను నమ్మబలికి, మేజిస్ట్రేటుపై న్యాయవాదుల సంఘం యుద్ధానికిదిగేలా చేస్తాడు. తరువాత మేజిస్ట్రేటు 'ఓ పంతుల కుర్రాణ్ణి' రాజమ్మ దగ్గరకు పంపించి సూర్యచంద్రరావుని కొత్తప్లీడరుగా పెట్టుకోమని సలహా ఇప్పించి, గంగరాజు, రాజమ్మలకు మేజిస్ట్రేటు జామీను మంజూరు చేస్తాడు.

"ఇంతటితో అయిపోలేదు. ఆడవలసిన నాటకం ఇంకా చాలా ఉంది"[4] అన్న సూర్యచంద్రుడి మాటలతో ఈ నవలా నాటకం నిజంగానే అసంపూర్తిగా మిగిలిపోయింది.

### 2. **రాజు-మహిషి - పాత్రల చిత్రణ :**

రైతు పొలం సారాన్ని బట్టి రుతు క్రమాన్ననుసరించి పైరుని ఎన్నుకుంటాడు. అలానే నవలా రచయిత గూడ ఇతివృత్త స్వీకరణను, సామాజిక కాలమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, పాత్రలను సృష్టించుకుంటాడు. తాను స్వీకరించిన ఇతివృత్తం రక్తిగట్టాలంటే, అయా సన్నివేశాల కనుగుణమైన పాత్ర చిత్రణ గూడ సమర్థంగా, సామాజిక జీవన గమనాన్ని ప్రతిబింబించేట్టుగా సాగాలి. మనిషి ఆకారాన్ని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

బట్టి వస్త్రకొలతలు, కుట్టు, వస్త్రధారణ ఉండేట్టుగానే, ఇతివృత్తానికనువైన పాత్ర పోషణ నిర్వహింపబడటం దర్జీపనిలోని మెలకువలను పాటించటం లాంటిది. మొత్తం రూపనిర్మాణ శిల్ప బాధ్యతను రచయిత జాగరూకతతో పోషించుకోవాలి. పాత్రపోషణ నిర్వహణారీతుల్లో కాలానుసారంగా ఎన్నో మార్పులు చోటుజేసుకున్నాయి. వ్యక్తిగత గీతల బరినుండి నవలేతి వృత్తాలు విశాలసామాజిక ప్రాపంచిక దృక్పథాన్ని అలవరచుకున్నాయి. వ్యక్తి సంస్కారం నుండి, సంఘ చైతన్యం వైపు నవలలు నడిచాయి. ఈ మార్పుని తెలుగు సాహిత్యంలో ప్రముఖంగా స్వాతంత్ర్యానంతర రచనలలో గుర్తించగలం. ఈ మార్పుకు కొంతమేర ఆంగ్ల, రష్యన్, బెంగాలీ, హిందీ అనువాద రచనలు గూడ తోడ్పడ్డాయి. 1950 నుండి తెలుగు నవలా సాహిత్యం నూతన మార్పు వైపు దృష్టి మళ్ళించిందని చెప్పవచ్చు.

"ఏ వ్యక్తి భావాలు స్థిరంగా, మార్పు చెందకుండా ఉండవు. తాము దేశ కాలాలను మార్చుతూ, దేశ కాలాల ప్రభావం చేత తాము మార్పు చెందుతూ భావాలు ముందుకు సాగుతూ ఉంటాయి. గొప్ప పాత్రలు నిశ్చితమైన దేశకాలాలను కలిగి ఉంటాయి. దేశకాలాల నుంచి వేరు చేయగలిగిన పాత్రలు వ్యాపార నవలల్లో మాత్రమే ఉంటాయి. కాబట్టి నవలా సాహిత్యంలోని గొప్ప పాత్రలు సమకాలీన సామాజిక భావజాలంలో నుంచి ఉద్భవించినవిగా, వ్యక్తిత్వాన్ని, మానసికమైన లోతునూ కలిగినవిగా ఉంటాయని మనం గుర్తించాలి"[5] అందువలన సమకాలీన సామాజిక స్థితిగతులను సానబట్టి, మరీ రాటుదేలి వచ్చిన పాత్రలేగాని రావిశాస్త్రి పాత్రలు మరోరకమైనవిగావు. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి మూడు పదులు దాటని వయసులో ఉన్న రావిశాస్త్రి అప్పటికే పది సంవత్సరాల రచనా అనుభవాన్ని గడించారు. మారిన ప్రాపంచిక పరిస్థితులను, రాజకీయ ఆర్థిక దృక్పథాన్ని, నడుస్తున్న చరిత్రను సమతూకంలో అవగాహన జేసుకుని రచనా వ్యాసంగానికి పూనుకున్నారు. కాబట్టే ఆయన నవలేతి వృత్తాలుగాని, నవలా పాత్రలుగాని 'సమకాలీన సామాజిక భావజాలం' నుండి వేరుబడకుండా ఉన్నాయి.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

ఆర్థిక అసమానతలున్నంత కాలం సామాజిక వర్గాలుంటాయి. వర్గాలున్నంత కాలం వర్గ సాహిత్యం ఉంటూనే ఉంటుంది. పీడిత, శ్రామిక, అణగారిన ప్రజాపక్షం వహించే ప్రగతి కాముక రచయితలు పాలిత ప్రజల పక్షం నిలబడి పాలక వర్గంపై తమపెన్నును గన్నులా ఎక్కుబెడతారు. రావిశాస్త్రి పాత్రలు గూడ హెచ్చుభాగం వర్గదృక్పథంతో పాలక వర్గకుహనా సంస్కృతిని నిరసించేవే. శాస్త్రి నవలల్లో శ్రామిక, లంపెన్, న్యాయ, పోలీసుశాఖల ప్రాతినిధ్యపు పాత్రలు, సోషలిష్టు, మార్క్సిష్టు దృక్పథంగల పాత్రలు, చైతన్యంతో తిరగబడే పాత్రలు, మానవత్వానికి నీరాజనాలందించే పాత్రలు, దుర్మార్గానికీ, దురహంకారానికీ, డబ్బుకీ ప్రతీకలైన విభిన్న పాత్రలు దర్శనీయమవుతాయి.

రావిశాస్త్రి నవలల్లో విలక్షణమైంది 'రాజు-మహిషి'. సంపన్న మధ్యతరగతి జీవితాల వర్ణన దీనిలో ఉంది. ఫాంటసీతో, చిన్నచిన్న కథల రూపంలో ఈ నవల కొనసాగింది. శ్రీశ్రీ 'రాజు-మహిషి' ని 'పూరి జగన్నాథంలో విశ్వకర్మ తయారుచేసిన అసంపూర్తి విగ్రహం'తో పోల్చటమేగాక, దీనిని 'ఇరవయ్యో శతాబ్దపు క్లాసిక్' అని వీరాభిమానంతో చెప్పారు. ఇందులోని పాత్రలు గూడ మితిమీరిన సంఖ్యలోనే ఉన్నాయి. వ్యాపార, పెట్టుబడిదారీ వర్గ లక్షణాలను ఈ నవల ప్రతిబింబిస్తుంది.

**గంగరాజు :**

"రాజు రాజుకాడు. అతనికి రాణీ లేదు. రాజ్యం లేదు. గేదెలు మాత్రం చాలా ఉన్నాయి"[6]. ఈ నవలలో అసలు ప్రారంభవాక్యాలే ఇవి. అందుకని గంగరాజు రాజ్యాధిపతేంగాదు. కాకపోతే ఎక్కువ గేదెలున్నాయి గాబట్టి గేదెల రాజని అనవచ్చు. రాజుకి స్వయం నిర్ణాయక శక్తి తక్కువ. అంతకుముందు మరదలు ప్రవర్తన అసభ్యంగా ఉందని తెలిసి ఇంటికి రావొద్దని రాజు, అతని భార్య కసురుకున్నారు. అయినా భార్య చనిపోయిన నాలుగు రోజులకే రాజు మరదల వశమవ్వటమేగాదు, ఏకంగా ఆమెను పెళ్ళిజేసుకున్నాడంటే రాజు వ్యక్తిత్వం ఎలాంటిదో ఊహించు కోవచ్చు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

రాజమ్మ రాజు జీవితంలో ప్రవేశించాక, అతని జీవితం పూర్తిగా మారిపోయింది. వివిధ వ్యాపారాలతో అతని ఆర్థిక స్థితి, హోదా బాగా మెరుగయింది. రావిశాస్త్రి అతనిలోని శక్తి "గనుల్లో మణుల్లా, చీకటి గదిలో అద్దాల బొమ్మలా" దాగి ఉంటే "ఆ మణుల్ని బైటకి తీసి ఆ బొమ్మకి వెలుగిచ్చింది మరదలు పిల్ల"[7] అని వర్ణించారు. మరదలు రాకతో తన ఆర్థిక పరిస్థితి మెరుగుపడేసరికి "అదంతా శ్రీరాముడి దయే అనుకున్నాడు రాజు. మరదల్ని శ్రీరాముడే తన దగ్గరకి పంపించేడు. పంపించి, తన ఇంట్లో తిరిగి దీపం పెట్టమన్నాడు"[8] అని భావించేంత వ్యామోహంలో పడ్డాడు రాజు. వ్యాపార, పెట్టుబడిదారీ లక్షణాలు అసలు వాస్తవాన్ని జోకొట్టి, భ్రమలో ఉంచి, వాస్తవానికి మనిషిని ఎంత దూరంగా నెడతాయో తెలుసుకుంటానికి రాజు ఆలోచనలు మంచి ఉదాహరణ. రావిశాస్త్రి రాజుని శారీరకంగా చాలా అందగాడుగా, బలిష్టుడిగా వర్ణిస్తూ, "ఆ వూరే యమలోకం అయితే ఇతనే ధర్మరాజనిపిస్తాడు. అతను చెక్కిన రాతి బొమ్మలా ఉంటాడు. చాలా అందంగా ఉంటాడు"[9] అని వర్ణించాడే గాని, తెలివిగలవాడిగా సూచించలేదు. అంతే గాకుండా గంగరాజు వేషం చూస్తే, "హిట్లరుగాడూ ముసోలినిగాడూ ఊష్టాలు పెట్టేసుకుని జాయింటుగా మంచం ఎక్కవల్సిందే" [10] అని గూడ వర్ణిస్తాడు. కమ్మలింటి రాజుకి, ఈ రాజు, రాజమ్మలకి గేదెల విషయంలో గొడవ జరిగి, గంగరాజు జైలుపాలై, చివరికి విడుదలవుతాడు. గంగరాజులో వ్యాపార సంబంధాలు ఎంతో మార్పుదెచ్చినా తాను ఏ వర్గం నుండి వచ్చాడో, ఆ వర్గం తాలుకా స్పృహ పూర్తిగా చావలేదు గాబట్టే రాజమ్మ అమ్మల్ని చితకబాదుతుంటే, అడ్డుకొని అమ్మల్ని కాపాడటమే కాకుండా తన భార్యనే చేతిపై గొడతాడు. తన జీవిత ఎదుగుదల్లో మార్పులు సంభవించినా మానవతా జీవలక్షణం సమసిపోలేదని గంగరాజు ఈ సన్నివేశం ద్వారా రుజువుజేసాడు.

**రాజమ్మ :**

రాజమ్మ గంగరాజుకి వరసకి మరదలు. రాజు భార్య చనిపోయినాక, ఈమె అతనికి రెండవభార్యగా స్థిరపడిపోయింది. రాజమ్మని చేరదీసిన బుగతని, అతని భార్యే, వీళ్ళిద్దరి రంకు సహించలేక చంపేస్తుంది. ఆ చిన్న వయసులోనే రాజమ్మకు

"తల్లయిదీ తండ్రయిదీ పిల్లయిదీ, పెనిమిటయిదీ అడొచ్చినోణ్ణివుణ్నయినా సరే అణచిపారేస్తారు"[11] అనే జీవిత సత్యం బుగత చావుతో బోధపడుతుంది. పాశవిక అణచివేత విధానం సామాజిక ధర్మంగా చోటుజేసుకుందనే వాస్తవాన్ని రాజమ్మ పసిగట్టింది. ఆ తర్వాత ఆమె తొందరపాటుతనం వల్ల ఒక పోలీసుతో ఉంటూ, మరో పోలీసు హెడ్డుతో గూడ రంకు సాగించబోయి భంగపడుతుంది. 'జీవితమొక కీకారణ్యం' అనే సత్యాన్ని గూడ రాజమ్మ గ్రహించిందని రావిశాస్త్రి వివరించారు. అలవాటుబడ్డ పాత జీవితాన్ని పూర్తిగా వదిలిపెట్టలేక, డబ్బు సంపాదించాలనే ఆశతో గూడ రాజమ్మ కొందరమ్మాయిలతో సానిగృహం ప్రారంభిస్తుంది. కాని సానికొంప నిర్వహణకవసరమైన అండదండలు లేకపోవటం వల్ల అది ఎంతో కాలం నడవలేదు. జీవితంలో నిలదొక్కుకోవటానికి ఈ పని, ఆ పని అని లేక ఏదైనా చెయ్యటానికి వెనుదీయని వ్యక్తి రాజమ్మని తెలుస్తుంది.

తన అక్కైన రాజు మొదటి భార్యకి అమ్మవారు పోసిందని తెలిసి, ఆమె చనిపోవాలని నూకాలమ్మ తల్లిని మొక్కుకోవడం కూడా రాజమ్మ దుష్ట స్వభావనికి నిరద్శనం. చిన్న బొగ్గుల దుకాణం నుంచి కట్టెలమ్మడం, గేదెలు, ఆవులు, మేడలు, మిల్లు, హెూటల్, లాడ్జి ఇలాగ రాజుని పెద్ద ధనవంతుణ్ణి, వ్యాపారస్తుణ్ణి జేస్తుంది. రాజమ్మ ఆకారంలో హంగు, పొంగు, హావ భావవిన్యాసాలు ఉన్నాయి. మంచికి మంచి, చెడుకు చెడు ప్రదర్శించగల సామార్ధ్యం రాజమ్మలో పుష్కలంగా ఉంది. కాబట్టే "ఆవిడ వెయ్యిళ్ళకి దీపాలు పెట్టగలదు. పదివేల కొంపలకి నిప్పంటించగలదు"[12] అని రావిశాస్త్రి రాజమ్మ స్వభావాన్ని వ్యక్తీకరించారు. ఆశక్తి యుక్తులతోటే రాయిలాంటి రాజుకి సానబెట్టి రత్నంలా చేసింది. తను అనుకున్నది సాధించటానికి ఎవరేమైపోయిన వెనుకాడని విలక్షణ వ్యక్తిత్వం రాజమ్మది. "వీధంతా రాజమ్మ రాజ్యం కింద మారిపోయింది"[13]. ఎదుటి వాళ్ళు కామందైన, కౌన్సిలరయిన తన మాటకు ఎదురులేకుండా నెగ్గుకు రాగల నేర్పరితనం ఆమెది. సాటి స్త్రీల మీద కూడ రాజమ్మకు చులకన భావం ఉంది. "మా ఆడముండ్లకి బుద్ధిలేదు! బాబూ ఎవ్వడెర

గుంటే ఆడికే ఎగబడతారు"[14] అని రంగారావుతో రాజమ్మ పలికిన మాటలు ఆమె స్వభావాన్ని పట్టిస్తాయి.

"సదూకున్నోళ్ళంతా ఒక్కటే గదా? మాలాంటి సదువులేని మూర్కులంటే మీకులోకువ!"[15] అన్న రాజమ్మే గేదెల విషయమై తన మీద పిటీషన్ బెట్టిన రాజు నుద్దేశించి "పబిలీగ్గ పిలకపట్టుకి జాడించేస్తే నువ్వే అడ్డుకుంటావో, నీ అయ్యే అడ్డుకుంటాడో ఈదిలో ఏసదవుకున్నోడు అడ్డుకుంటాడో నాను జోస్తానీయాల"[16] అని రంగారావుతో అనటం ఆమె గడుసుదనానికి, తెంపరితనానికి అద్దం పడుతుంది. ప్రతిఘటనకు, అవిద్య ప్రతిబంధకం కాదని, అధికార తెలివితేటలతో తనను అణచివెయ్యాలని చేసే ప్రయత్నాలు వమ్మవుతాయని ఆమె తెలియజేస్తున్నట్లు గ్రహించాలి. అంతేగాకుండ "సదూ లేని ముండ! ఎర్రిముండా ఇదేటి జేస్తాదని సూస్తే"[17] తాను చేతగాని దాన్నికాదనే హెచ్చరిక గూడ రాజమ్మ చేసింది. ఆ రాజు దెబ్బల వల్ల గేదె ఈని పెయ్య చచ్చిపోయింది గనుక "పెయ్య కరీదు ఇవ్వకపోతే ఆడి ఆయువుకి ఇలాళ గాలే", "నాను శివాలెత్తిపోతే మరింక ఇక్కడా అక్కడా అని జూణ్ను! ఇదీ అదీ అని జూణ్ను ఈడూ ఆడూ అని జూణ్ను"[18] అని తన ఉగ్రరూపాన్ని చాటి చెప్పింది రాజమ్మ. ఆరు నూరైన దీనికి తిరుగు లేదనే మొండి వైఖరి. తన అనుభవంలోని సాంఘిక జీవన గమనం నుంచి రాజమ్మ ఈమాటలు చెప్పింది.

కమ్మలింటి రాజుతో తగువు పడి చితకబాదినప్పుడు, జుట్టూ జుట్టూ పట్టుకున్నప్పుడు, అమ్మల్ని పీక నులిమి నుగ్గు జేసినప్పుడు రాజమ్మ ప్రవర్తిన లంపెన్ క్యారెక్టర్ లా ఉంది. 'ఖాళీ సీసాలు' లోని ఆసుపత్రి సీన్ని గుర్తుకు తెచ్చేల రాజమ్మ, బంగారి జుట్లు జుట్లు పట్టుకున్నారు. తను చేసే దౌర్జన్యానికి ఆడ, మొగ అనే భేదాన్ని గూడ రాజమ్మ పాటించినట్లు లేదు. చేసేది దౌర్జన్యమైనప్పుడు ఆడేంటి మొగేంటి "రెండురెళ్ళు నాలుగే". స్త్రీ సహజమైన రీతిలో రాజమ్మ, బంగారి తమగత చరిత్రల్ని ఆ తగువులో తవ్వుకుంటం సహజంగా ఉంది.

గంగరాజుని జైలు నుండి విడిపించటానికి, తమపై కేసు మాఫీ చేయించుకోవడానికి రాజమ్మ మందుల భీముడి ద్వారా ప్లీడరు ముకుందరావుని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

ఆశ్రయించిన తీరుగూడ రాజమ్మ లోకతత్వాన్ని బాగా గ్రహించినట్లు కనిపిస్తుంది. అలానే రాజమ్మ మందుల భీముడి స్వార్థపుటుచ్చులో ఇరుక్కొని చివరికి పంతుల కుర్రాడి ద్వారా విషయం గ్రహించి "తెలిసిన వెధవే ద్రోహం చేస్తాడు"[19] అని భీముడి ద్రోహాన్ని గురించి వ్యాఖ్యానించింది. తన స్వార్థానికి ఎవరిని బలితీసుకుంటానికైన వెనుకాడని నీచపు మనస్తత్వమున్న స్త్రీ రాజమ్మ. మాట నేర్పరితనంలో ఎదుటి వాళ్ళని బోల్తా కొట్టించగలదు. లోకతత్వాన్ని జీర్ణించుకున్న వ్యక్తి గనుక ఆ గాడిలోనే తిరిగింది గానీ తన కంటే పెద్దవాడైన బుగతికి యుక్తవయస్సులోనే తన జీవితాన్ని అర్పణజేసానని గాని, ఆ తరువాత హెడ్డు విషయంలోగాని, తదనంతర సంఘటనలు, మందుల భీముడు మోసం జేస్తున్నప్పుడు గాని సాంఘిక అవగాహనతో ఎదిరించలేక పోయింది. మధ్య తరగతి మనస్తత్వానికి దగ్గరగా ప్రవర్తించింది రాజమ్మ.

## ఛైర్మన్ భీమసేనరావు:

ఛైర్మన్ భీమసేనరావు పూర్వీకులది సంపన్న వర్గాలకి "మేలు గులాములుగా ఉండే వంశం". బ్రిటీషు దొరలకి నమ్మిన బంట్లుగా ఉండి, సంపదలతో తుల తూగిన వంశం. కాని భీమసేనరావుకి యుక్త వయస్సు వచ్చే నాటికి మొత్తం సంపద హరించుకు పోతుంది. ఇతనికి అన్ని ఇతర 'కళలు' తెలిసినా, తండ్రి చనిపోయే నాటికి 'బ్రతుకు తెరువేమిటో' మాత్రం తెలియలేదు. "రాజుగారింట్లో పెంపుడు పిల్లగా పెరిగిన పులిపిల్ల అకస్మాత్తుగా అడవిని పడిపోయినట్టు అతను జీవితంలో భయపడుతూ నిల్చున్నాడు. జీవితలో నిలబడ్డం తెలియక భయపడ్డాడు"[20]. దుర్గమారణ్యపు మధ్య భాగంలోచిక్కుకున్నట్టుంది అతని జీవితం. వంశానుగత వాసన మాత్రం అతనిని వీడలేదు.

భీమసేనరావుది మంచి పర్సనాలిటీ. ఆ పర్సనాలిటీలోని పవరు గ్రహించి ఆయన బంధువు భీ.సే.రావుని తన అగ్గి పెట్టెల ఫ్యాక్టరీకి మేనేజరుగా నియమిస్తాడు. ప్రతి వ్యక్తి జీవితానికి కొన్ని మలుపులుంటాయి. అలానే భీ.సే రావు జీవన ప్రవాహం ఇక్కణ్ణుంచి మలుపు దిరిగి మహోధృతంగా ముందుకు సాగింది. దీంతో భీ.సే రావు ఒక ముఖ్యమైన జీవన సూత్రాన్ని కనిపెట్టాడు. అదే మంటే తను "తనే ముఖ్యం! తను

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

లేకపోతే లోకమూ లేదు, భగవంతుడూ లేడు. ఏమీ లేదు! తను లేక పోతే సర్వం శూన్యం"[21] అని నిర్ధారించుకున్నాడు. దీన్నే ఫ్రాయిడ్ పరిభాషలో 'ఇగో' అంటారు. తనపై తనకు ఆత్మవిశ్వాసముండవచ్చుగాని, మితిమీరిన అహంకారం ఏ వ్యక్తికి పనికిరాదు.

"అవతల వాణ్ణి, అణచిపారేసి అదే దైవ నిర్ణయమని, దైవ న్యాయమని సమర్థించడానికి దైవం దొరికినంత వీలుగా ప్రపంచంలో మరేదీ లేదనే విషయం భీమసేనరావు గారు ఏనాడో గ్రహించేరు" [22]. దైవం పేర, మతం పేర అణచివేత విధానం కర్మం, రాత, గీత పేర్లతో తరతరాల నుండి ఎలా సాగుతుందో ఈ సంభాషణ ద్వారా రావి శాస్త్రి స్పష్టపరచారు. అందుకే 'Religion is a plum' అని మార్క్స్ మహనీయుడు ప్రవచించింది.

అందితే జుట్టు, లేకుంటే కాళ్ళు, మానవ సంబంధాన్ని కేవలం లాభ నష్టాల బేరీజు దృష్టిలో కలుషితం జేసిన పెట్టుబడిదారీ వర్గాల ప్రతినిధి భీమసేనరావు. మూరెడు లాభానికి, చారెడు ఖర్చు పెట్టడానికి వెనుదీయడు. డబ్బు వస్తుందంటే ఏ అడ్డమైన గడ్డి కరవటానికైనా వెనుదీయడు. జనాన్ని మతం మత్తు ఊబిలో దింపటానికి పూజలు నిర్వహించే పరమ భక్తుడు, "తను తప్ప సర్వం మిథ్య" [23] అనేంత దురహంకారం బలిసిపోయిన వ్యక్తి ఇతను. నియంతృత్వపు ధోరణి, బడ్జెట్ మనస్తత్వం ఉన్న భటాచోర్.

ఈ లోకంలో డబ్బుకన్నా బంగారం కన్నా విలువైంది మరొకటి లేదనే మనస్తత్వమున్న భీ.సే.రావు జమిందార్ల వంశానికి చెందిన పురుషోత్తం కూతురు శ్యామలని తన ముప్పైవ ఏట పెళ్ళి చేసుకుంటాడు. పెళ్ళికి ముందే ప్రేమలోబడ్డ శ్యామల తన శపథం ప్రకారం 'పద్మజ'ని కని ప్రాణం దీసుకుంటుంది. ఎన్నో ఒడుదుడుకుల్ని తట్టుకున్న భీ.సే.రావు ఈ సంఘటనలతో చలించిపోతాడు. పద్మజ పేర అపారమైన ఆస్తి విల్లు ద్వారా సంక్రమించటం, శ్యామల అక్క, విధవరాలైన విశ్వమోహిని భీ.సే.రావు పంచన జేరటంతో మళ్ళీ అతని జీవిత వేగం పుంజుకుంటుంది. చక్కర ఫ్యాక్టరీ, బ్యాంకు డైరెక్టర్ పదవులు, నాలుగుసార్లు పురపాలక

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

సంఘాధ్యక్ష పదవి.... ఇలా భీ.సే.రావు లేకుండా ఏ పని జరగనంతటి ప్రముఖ్య వ్యక్తి అయ్యాడు.

'ప్రతి విషయం వెనుక ఓ స్త్రీమూర్తి ఉంటుంది' అనే విధంగా భీ.సే.రావు అభివృద్ధిని మెట్టుమెట్టు కట్టుకుంటూ వెళ్ళింది విశ్వమోహిని. దాదాపు 55 సం||ల వయసులో భీ.సే.రావుకి చిన్న యాక్సిడెంట్ జరిగి ఆసుపత్రి పాలవుతాడు. ఆ తరువాత 'రాజు-మహిషి' కథ ఎంతో జరిగింది, అయినా భీ.సే.రావుతో ముడిబడిన కథేమీ ఉండదు.

సాంఘిక పరిస్థితులను తనకు అనుకూలంగా మలచుకొని పైకెగిసినాక, ఊతమిచ్చిన నిచ్చెనను కాలితో తన్ని, అధికార, ధనమదంతో మొత్తం సమాజాన్ని తన గుప్పెట్లో బెట్టుకుని 'తను' లేకుంటే ఏదీ సాగదనే దురహంకారి భీ.సే.రావు ఫ్యూడల్ మనస్తత్వం, పెట్టుబడిదారీ లక్షణాలు జీర్ణించుకున్న వ్యక్తి. "మానవులు తమ చరిత్రను తాము నిర్మించుకుంటారు. కాని తమ ఇష్టం వచ్చినట్లు కాదు. ఈ పరిస్థితులు వారి చెప్పుచేతలలో ఉండవు. గతం తమకు అందించిన పరిస్థితి ఆధారంతో వారు కృషిచేయాలి" [24] అనే సత్యాన్ని విస్మరించి అంతా 'తనే'అన్న అభిజాత్యం, అహంకారం ఉన్న పాత్ర భీ.సే.రావు.

**మందుల భీముడు (కౌన్సిలర్ భీమసేనరావు) :**

అసలు పేరు భీమసేనరావు అయినా ఓ మందుల షాపు వ్యవహారాలు చూడటంవల్ల ఇతనికి మందుల భీముడనే పేరు స్థిరపడింది. "అతనికి ధైర్యమూ పట్టుదలా ఉన్నాయని అతనంటే ఇష్టమున్నవాళ్ళంటారు. అతనికి సిగ్గూ లజ్జా లేవని అతనంటే ఇష్టంలేనివారంటారు. అతణ్ని చూస్తే ఆ రెండు మాటలూ కూడా నిజమే అనిపిస్తుంది"[25]. ఈ రెండు ధోరణుల మిశ్రమం భీముడు.

కౌన్సిలరైనాక భీముడి జీవితం మధ్యతరగతి క్రిందివర్గం నుండి పెట్టుబడిదారీ వర్గంవైపు పరుగులుదీసింది. బాగుపడటానికి వక్రమార్గమే దగ్గరి చుట్టమని "సిగ్గు, దైవభీతి, లజ్జ, పాపభీతి విడిచిపెట్టిన మార్గమే భాగ్యలక్ష్మికి దగ్గర మార్గము" అని

నిశ్చయించుకొని వ్యాపారానికి, రాజకీయానికి ముడిబడి వున్న లంకెని అతను పట్టుకున్నాడు. రాజకీయాధికారాన్ని తన ఎదుగుదలకు 'బుల్లెట్ ప్రూఫ్'లా వాడుకున్నాడు. తన అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వాతావరణాన్ని రాజకీయాధికార అండతో అణచి వెయ్యటమే అధికార సూత్ర మూల రూపం గనుక ఆ ఆయువు పట్టుని భీముడు బాగా పట్టుకున్నాడు.

"సమాజాన్ని మాయ, మోసం, దగ మరేదైనాగాని జేసి మనం పెరగడం మనకి మంచిదన్నమాట. అవతలోడి దెబ్బకి దొరక్కుండా మనం పెరగాల లేకపోతే ఆడే మనకి దెబ్బతీస్తాడు. మనం పోతే అడు ఏడ్డు. అంచేత ఆడుపోతే మనం ఏడకూడదు... దెబ్బకి దొరక్కుండ మన బాక్కోసరం మనం ఏచ్చేస్తే అదే నాయెం"[26] అని తన కొడుకు రంగారావుకి భవిష్యత్ హితబోధ చేశాడు భీముడు. ఈ బోధనా పునాదిపైన భీముడి జీవిత గోపురం రూపొందింది.

ఈ సూత్రంతోనే రంగారావుని రామారావు నుండి విడదీసి, అతని ఓటమికి, పరోక్షంగా మానసిక హింసకు తండ్రీ కొడుకులు కారకులయ్యారు. మనుషుల్ని లాభనష్టాల సరుకుల్లో లెక్కగట్టి ప్రసాద్, రాజమ్మల తగవులో తలదూర్చి, రాజమ్మ డబ్బులతో, ప్లీడర్ ముకుందుణ్ణి మంచి జేసుకొని తన కేసుల వ్యవహారాలు చక్కబెట్టుకున్నాడు భీముడు. రాజమ్మకి మాత్రం అతనిది కుచ్చితం బుద్రని తెలుసు. స్వార్థబుద్ధితోనే "నా సెయ్యట్టి ఆణ్ణి కొట్టించడానికి పయనవైనా"[27] వని రాజమ్మ భీముడితో అన్నమాటలు అందుకు ప్రత్యక్ష సాక్ష్యాలు. రాజమ్మలాంటి వారు భీముణ్ణి ఆశ్రయించటానికి కారణం మరో దారిలేక, ఉన్న చట్రం నుండి బయటబడలేక. ఈ సానుకూల పరిస్థితుల్ని ఈ దుష్టులు బాగా వినియోగించుకోవడం వ్యవస్థాగత లక్షణమని తెలియజేయ్యటానికి రావిశాస్త్రి ఇలాంటి పాత్ర సృష్టి జేశారు. చివరికి రాజమ్మ "తెలిసిన వెధవే ద్రోహం చేస్తాడు" అని భీముడి మోసాన్ని వెల్లడిజేసింది.

"భూమి తనచుట్టూ తాను తిరుగుతూ, ధనవంతుడు చుట్టూ తిరుగుతుందని"[28] తిలక్ చెప్పిన అర్థంలోనే "బుద్రలు మార్చే ఇద్యకైనా మనకి డబ్బుండాలిగాని బుర్రుండక్కర్లేదు"[29] అనే ధనపిచ్చి, సర్వం డబ్బుతోటే సాధించవచ్చనే మూర్ఖపు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

దృష్టిగలవాడు భీముడు. ధన అధికార రుచి మరిగాడు గాబట్టే, నా నా తంటాలుబడి ఛైర్మన్ కూతుర్ని తన కొడుక్కి చేసుకోవాలని విశ్వప్రయత్నం జేస్తాడు. ఈ మత్తులోనే కూతురు హెడియా అదుపుదప్పి ప్రవర్తిస్తున్నా ఈ తండ్రి పట్టించుకోలేదు. "కర్ణుడు కూలిపోతే దుర్యోధనుడు మిగలనట్టు"[30] మన వర్గ ప్రయోజనాల్ని మనం సంరక్షించు కోకపోతే, అది మొత్తంగా మనందరికి దెబ్బవుతుందనే సూత్రాన్నిగూడ భీముడు న్యాయవాదుల సంఘాధ్యక్షుడి దగ్గర వెల్లడిస్తాడు. అంటే తమ అస్తిత్వం కోసం, అవతలి వర్గాన్ని పూర్తిగా అణచివెయ్యటం, అణగదొక్కటం కోసం, చట్టాన్ని రాజ్యాంగాన్ని తమ ఇష్టానుసారంగా వ్యాఖ్యానించుకొని, తమ దారిలో పెట్టుకోవడానికి ఏ అడ్డదారి దొక్కటానికైనా వెనుదీయరాదనేది భీముడి ధర్మం. "భీముడు పగబడితే ఎవణ్ణనాసరే ఆణ్ణి మర్చి పోను, మంట్లో కలిపేదాక ఆణ్ణి మరింక ఒగ్గ" [31] ననే సంభాషణగూడ అతని వర్గ స్వభావాన్ని సూచిస్తుంది.

మానవ విలువలు లుప్తమై వలువల్లా విడిచిపెడుతున్న కాలంలో స్త్రీ భోగ వస్తువుగా, బిడ్డలగనే యంత్రంగా మాత్రమే గనిపిస్తుంది భీముడి లాంటి వారికి. కాళ్ళు రాధ సంబంధాన్ని, భీముడికి వరసకి కూతురైనా, విడవకుండా కాటేసిన మంగ పరిస్థితిని ఈ కోణం నుండే చూడాలి.

ధనార్జన, దురాశ, దుర్మార్గత్వం, స్త్రీలోలత్వం, అణచివేత, పీడన అధికార కాంక్షకు ప్రతీక భీముడు. మధ్యతరగతి నేపథ్యంగల పాత్ర అయినా, స్వభావరీత్యా ఉన్నతవర్గాల ప్రతినిధి. రూపం, వేషంలో మధ్యతరగతిగా కనిపించినా ప్రవృత్తి మాత్రం పైవర్గాలదే. పైశాచిక పద్ధతిలో పామరుల్ని అణచివేసే విధానమే. స్వార్థ, కుటిల నైజమే.

**భవాని శంకర్ ప్రసాద్ :**

భవాని శంకర్ ప్రసాద్ శాంతమ్మ కొడుకు. సాధారణ మధ్యతరగతి కన్న దిగువరేఖ నున్న కుటుంబ వాతావరణం ఇతని చుట్టూ అలుముకొని ఉంటుంది. సాటి

వ్యక్తులపై సానుభూతి, ఆపదలోనున్నవారిని ఆదుకోవటం, మానవతా స్పృహతో వ్యవహరించటం ఇతని లక్షణాలు.

అపోహలకు పోకుండ, సాదాసీదాగా తెలిసినవాళ్ళ జాగాలో ఒక కమ్మలింటి పాకవేసుకొని, తల్లి శాంతమ్మ, తను అందులోనే ఉంటున్నారు. ఆ పాక చుట్టూతా గేదెలు కట్టేస్తూ రాజమ్మె రాజుతో (ప్రసాద్ ను రాజు అని కూడ పిలుస్తారు) తగువు రావటానికి కారకురాలైంది. రాజమ్మె మితిమీరిన దురుసుతనంతో రాజుతో తగాదాపడి, నలుగురిలో అతణ్ణి అవమానపరచటమే గాకుండా, అందరూ కలిసి చితక బాదుతారు. తనకు మాట సాయంగా వచ్చిన అమ్మల్ని, రాజమ్మ చావగొడుతుంటే, ఆ అమానుషాన్ని భరించలేక రాజు రాజమ్మపై తిరగబడతాడు. కళ్ళముందు జరుగుతున్న దుర్మార్గత్వాన్ని సహించలేని వ్యక్తి రాజు.

పాముకాటుకి గురికానున్న పద్మని, తన ప్రాణాలను కూడ లెక్కచెయ్యకుండా కాపాడి ఆమె ప్రేమకు పాత్రుడయ్యాడు ప్రసాద్. ఆత్మీయ సంబంధాలు తరిగిపోతున్న కాలంలో ప్రసాద్ లాంటి వ్యక్తులు ఆదర్శవంతులు. తమ బంధువుల వ్యక్తి జబ్బుతో బాధపడుతూ మందులకు కూడ డబ్బులు లేకపోతే అతనికోసం ఇల్లిల్లు తిరగటం ప్రసాద్ లోని మానవత్వాన్ని గుర్తుజేస్తుంది. ఇతని ప్రవర్తనను, మంచి సౌందర్యాన్ని కాసేపు గమనించిన గిరిజ ఇతనంటే అభిమానపడుతుంది. ఎక్కువ ఫ్లాష్ బ్యాక్లతో నడిచిన ఈ నవలేతివృత్తంలో భవాని శంకర ప్రసాద్ పాత్ర ప్రాముఖ్యం గలిగినది. ప్రసాద్, రాజమ్మల గేదెల తగువుమీదే నవలేతి వృత్తం అధికభాగం నడిచింది.

పాక విషయంలో కౌన్సిలర్ భీమసేనరావుతో మాట్లాడిన పద్ధతి ప్రసాద్ చాతుర్యాన్ని, మాట నేర్పరితనాన్ని సూచిస్తుంది. “బాధల వేదన భరించటానికి ఏదో ఒక శక్తి ఉండాలి. ఆ శక్తి వల్లే తన తల్లి వాటిని నెగ్గుకు రాగలిగిందని చెప్పు “మా అమ్మ చాల కష్టాలు పడిందండీ”[32] అని గిరిజతో చెప్పిన మాటలు అతనికి తల్లి మీదున్న మమకారానికి సూచికాలు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

ప్రసాద్ మంచివాడని ముసలమ్మ గిరిజతో చెప్పిన విధం, అమ్మలు, బంగారి, రాజమ్మ తగువులో ప్రసాద్ కి నైతిక మద్ధతు తెలిపిన తీరు, అతని ప్రవర్తనకు ఆకర్షితురాలైన పద్మజ, గిరిజల ప్రేమాయణం - ఇవి భవానీ శంకర్ ప్రసాద్ సజ్జనత్వాన్ని తెలుపుతున్నాయి. చుట్టూతా కమ్ముకొని ఉన్న వ్యాపార సంస్కృతిని, అమానవీయ వాతావరణాన్ని అవకాశవాద పరిస్థితులను అధిగమించి, సగటు వ్యక్తి సజ్జనత్వాన్ని వెల్లడించిన పాత్ర ప్రసాద్.

**గిరిజ :**

గిరిజ పేదింటిపిల్లాకాదు. అలాగని పెద్దింటి పిల్లాకాదు. ఓ మధ్యతరగతి కుటుంబ యువతి. ఆమె తండ్రి డెప్యూటీ తాసీల్దారుగా పనిజేసి మరణించాడు. తల్లి వర్ధనమ్మ డబ్బు విషయంలో అతి జాగ్రత్తగా ఉంటుంది. భవాని శంకర్ అర్ధరాత్రి డబ్బు కోసం తమ ఇంటికి వచ్చినప్పుడు, మొదటిసారిగా అతనిని చూసిన గిరిజ గూడ అతని అందానికి, గుణానికి ఆకర్షితురాలవుతుంది. గిరిజ గూడ అందంగానే ఉంటుంది.

గిరిజకి ఎదుటి వాళ్ళ మనస్సుని గ్రహించగల నేర్పరితనముందని "డబ్బేమైనా కావాల్సుందా" అని ప్రసాద్ ని ప్రశ్నించిన సన్నివేశాన్ని బట్టి తెలుస్తుంది. అతను పాతికరూపాయల కోసం వాళ్ళ ఇంటికి వస్తాడు. కాని తన తల్లి ఆ పాతికరూపాయలు లేవని చెప్పి ప్రసాదుకి ఇవ్వకుండ అబద్ధం ఆడినప్పుడు గిరిజ మనసు విలవిల్లాడుతుంది. ఇంట్లో డబ్బులున్నాయని గూడ తల్లికి గిరిజ గుర్తుజేస్తుంది. ఆపదలోనున్న వారిని ఆదుకుంటానికి ఆ యువక వయస్సులో గిరిజ ఎంత తపన పడిందో గ్రహించవచ్చు. "మనకవసరం ఒచ్చినప్పుడు వాళ్ళు మనకి సాయం చేస్తారా?"[33] అని గూడ గిరిజ తల్లిని నిలదీస్తుంది. అత్యవసరమైనప్పుడు ఎవరికీ మనం సాయం చేయకపోతే ఇతరులెవరైన మనకెందుకు సాయం చెయ్యాలి? చేస్తారు? అనే నిజాయితి గిరిజలో ఉంది. ఏ మాత్రం మానవత లేకుండా నా పెళ్ళి కోసమే ఈ డబ్బు కూడబెడుతుంటే "నాకు పెళ్ళే అక్కర్లేదు" అని తెగేసి చెప్పగల మానవత, చిత్తశుద్ధి

గిరిజలో తొణికిసలాడుతుంది. పాతిక రూపాయలు తీసుకెళ్ళి ఆపదలోనున్న ఆ వ్యక్తిని కాపాడటమే సమంజసమనిపించింది. ఈ డబ్బు తీసుకెళ్ళేలోగానే అక్కడ ఆ వ్యక్తి మరణించినందుకు గిరిజ, ఆ పాపం తనవల్లే జరిగినట్టు, తమద్వారా అందవలసిన డబ్బు సకాలానికి అందకపోవడం వల్లే ఆయన మరణించినట్టు బాధపడటం, మూర్ఛచెందటం ఆమెలోని మానవతకు మనిషికీ మనిషికి మధ్య ఉండవలసిన ఆత్మీయత, అనురాగానికి, ఆదరణకు నిదర్శనం. మళ్ళీ ఆ డబ్బు తీసుకొచ్చి గిరిజ, తల్లికి అప్పజెప్పింది. గిరిజ ఈ సంఘటనతో ప్రసాద్ కు బాగా దగ్గరై అతని మీద ప్రేమాభిమానాలు పెంచుకొని, రాజమ్మ తగువు పడి గాయాలపాలైన ప్రసాద్ ను చూడటానికి ఆసుపత్రికెళ్ళింది. ఆనాటి నుండి కాలేజీ కూడ మానేసి ఆసుపత్రిలో ప్రసాద్ నే అంటిపెట్టుకుని ఉంది. మధ్యతరగతి జీవితాల్లో నుంచి మందారంగా వికసించిన మానవతా కుసుమం గిరిజ. రావిశాస్త్రి రచనా దృక్పథానికి, ఆయన మార్గానికి గిరిజ సన్నిహితురాలు.

**రంగారావు:**

రంగారావు మందుల భీముడి కుమారుడు. పద్మజ వెనుక వున్న ఆస్తిని చూసి, దానికి తోడు తండ్రి భీముడు ప్రోత్సాహంతో ఆమెను వన్సైడ్గా ప్రేమిస్తున్న అపర ప్రేమికుడు. తన అక్క హెడియా(హెచ్.దమయంతి) ద్వారా ప్రసాద్, పద్మ ప్రేమించుకున్నారనే సంగతి తెలిసి వాళ్ళు అంతమైపోవాలని కోరుకున్న వినాశకారి రంగారావు. స్థిరత్వం లేని కుటిల మనస్కుడు.

సోనాప్యారి కంపెనీలోని సహోద్యోగి, అందరి మంచీ చెడు చూసే రామారావుతో స్నేహంచేసి తన తప్పిదాలకు మద్దతు ఇవ్వలేదనే సాకుతో కుట్రజేసి, అతనికి ద్రోహం చేసిన దుర్మార్గుడు రంగారావు. శ్రమలేకుండా, అడ్డదారుల్లో అనతి కాలంలోనే ఎదిగి పోవాలనే దురాశపరుడు. "మంచిగా ఉంటే మంచోణ్ని! లేకపోతే దెబ్బకి దెబ్బ తీయగల్ను" [34] అని పద్మ ప్రసాద్ ల ప్రేమ విషయాన్ని ఉద్దేశించి పలికిన మాటలు ఇతని స్వభావాన్ని పట్టిస్తున్నాయి. ఇటు నుంచి ప్రసాద్ ని అటు నుంచి రాజమ్మను

రెచ్చగొట్టి తగాదా రేపిన తుంటరి రంగారావు. అవకాశవాది, అనాలోచనా పరుడు. మధ్యతరగతి ముఖం కప్పుకున్న కుహనా వ్యక్తి రంగారావు.

**పద్మజ :**

ఛైర్మన్ భీమసేనరావు ఏకైక కూతురు. పుడుతూనే తల్లిని కోల్పోయి, పెద్దమ్మ విశ్వమోహిని పెంపకంలో పెరిగింది. అహంకారం, అసూయలో తక్కువేంగాదు. అయినప్పటికి మంచికి తలొగ్గే ప్రవృత్తి గూడ ఆమెలో ఉంది. భవాని శంకర ప్రసాద్ పాముల ప్రమాదం నుండి తనని కాపాడినప్పటి నుండి అతనితో ప్రేమాయణం సాగించటం ఇందుకు మంచి నిదర్శనం.

రంగారావు లాంటి వాళ్ళను వదిలించుకోవడానికి ఆమె చేసిన ప్రయత్నాలు నిష్కళంక ప్రేమకు సూచికాలు. ఈమెలో తొందరపాటు తనం అధికం. తండ్రిని అమితంగా అభిమానించటం వల్ల ఆయన్ని ఆసుపత్రిలో చేర్చాలని చెప్పిన డాక్టరు సలహా విని హిస్టీరియాకి గురైన దుర్బల మనస్వి. పద్మ జీవితం ఉగాది పచ్చడి లాంటిది. సంపన్న వర్గపు అవలక్షణాలున్నా సహచరులతో మెలిగేప్పుడు మానవ సంబంధాలకు లోటు రానియ్యకుండా నడుచుకోగల విజ్ఞత పద్మలో ఉంది. తన చుట్టూతా జరుగుతున్న సంఘటనలకు స్పందించే హృదయం పద్మకుంది.

**వర్ధనమ్మ :**

ఈమె గిరిజతల్లి. అతి జాగ్రత్త పరురాలు. బిడ్డల కంటే గూడ బంగారం, డబ్బు ముఖ్యమనే పిసినారి స్త్రీ. అప్పులకి, ఓటు వెయ్యటానికి, ఆఖరికి ముష్టి వెయ్యటానికి అన్నింటికి రూల్స్ ఫ్రేమ్ జేసుకొని లక్ష్మణరేఖల్లా వాటి వెంటే పరుగులు తీస్తుంది వర్ధనమ్మ. డబ్బుకే వర్ధనమ్మ ప్రాముఖ్యం ఇచ్చేది. స్వభావరీత్యా ఆర్ద్రతవున్నా, భద్రతలేని లోక పరిస్థితులు, భర్తలేని సంసార బాధ్యతలు, బిడ్డల చదువులు, పెళ్ళిళ్ళు - ఈ జంజాటనమంతా ఆమె అలా మారటానికి దోహదపడ్డాయి. సామాజిక వాతావరణం వల్ల ఆమె కఠిన మనస్కురాలైంది.

**శాంతమ్మ :** పధ్నాలుగు సంవత్సరాలకే శాంతమ్మ సంసార జీవితం తెల్లారి పోయింది. భర్త చనిపోయిన ఆర్నెల్లకి ఆమె భవాని శంకర ప్రసాద్ ని కన్నది. తన చుట్టూ అలముకున్న వాతావరణానికి అర్థమయ్యే మంచి మనసున్న వ్యక్తి శాంతమ్మ. సాంఘిక పరిస్థితులు ఎన్ని వెర్రితలలు వేస్తున్నా కొడుకుని కనిపెట్టుకొని నీతిగా, నియమంగా సామాజిక చట్రంలో మగ్గి పోతుందే గాని, వాటిని అధిగమించలేదు. ఆమె పేరుకి తగ్గట్టుగానే 'శాంతం' గానే జీవించింది.

**శ్యామల :**

ఉత్తమ జమీన్దారైన పురుషోత్తం రెండవ కుమార్తె శ్యామల. పట్టుదల, పౌరుషం ఈమెకు జాస్తి. తమ ఇంట్లో బంట్రోతుగా పనిజేసిన వ్యక్తి కొడుకుని ప్రేమించింది. అతణ్ణి పెళ్ళి జేసుకుంటానని చాలా మొండిగా తండ్రికి చెప్పటం ఆమె నిబద్ధతను తెలియజేస్తుంది. కాని తండ్రి ఆ కుర్రవాణ్ణి చంపించి, భీమసేనరావుకు ఈమెను కట్టబెట్టినప్పుడు "నాతల్లి ఆత్మ సాక్షిగా ఆభగవంతుడి సాక్షిగా మీతో చెప్తున్నాను. ఈ రోజు నుండి తొమ్మిది మాసాలలోపున మీరు నా శవాన్ని చూస్తారు. తప్పదు"[35] అని తెగేసి చెప్పి, చెప్పినట్టుగానే పద్మకి జన్మనిచ్చి, ఆమె బలవంతంగా ప్రాణాలు తీసుకుంటుంది. అన్నమాటను చెల్లించుకొనే మొండితనం ఆమెలో ఉంది. సమస్యకు చావు పరిష్కారం కాదు గదా!

**విశ్వమోహిని :**

విశ్వమోహిని శ్యామల అక్క. శ్యామల లాగానే మొండితనం, పౌరుషం, అహంకారం ఈమెలో అధికం. తను అనుకున్నది సాధించే దాక నిద్రపోని మనస్తత్వం. విశ్వమోహిని భర్త స్వాభావికంగా మంచి వాడే అయినా స్త్రీలోలత్వం ఉంది. పెళ్ళి జరిగిన మరునాటి నుండే ఒకరికొకరు పంతాలకు పోయి జీవితాల్ని నాశనం చేసుకున్నారు. విశ్వమోహిని మొండిపంతం ఒక విధంగా ఆమె భర్త చావుకి కారణం.

భీమసేనరావు దగ్గరకు పద్మను తీసుకెళ్ళినప్పుడు గూడ చాల ఆభిజాత్యాన్ని ప్రదర్శిస్తుంది. అయితే భర్త చనిపోయినాక ఎవరితో ఏవిధమైన శారీరక సుఖాన్ని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

మాత్రం ఆమె కోరుకోలేదు. ఈమె రాకతోనే భీమసేనరావు జీవితం పూర్తిగా మారిపోయింది. ప్రతి విజయం వెనుక ఓ స్త్రీ మూర్తి ఉంటుందనే సూక్తిని విశ్వమోహిని అక్షరాల నిజం చేసింది. అహంకారంతో పాటు విపరీతమైన ఆత్మవిశ్వాసం ఈమెలో అధికం. కొంచెం పట్టు విడుపుల మనస్తత్వముంటే ఈమె జీవితం మరోలా ఉండేది. సాధారణ జీవితాలకన్నా భిన్నమైన వ్యక్తిత్వం ఈమెది.

**రాధ :**

చిన్నవయసులో పెళ్ళి, ముచ్చటైన జీవితం పెళ్ళైన మూడేళ్ళకే ముళ్ళకంపల పాలై, మరో మూడేళ్ళకి భర్త చనిపోవడంతో, కూతురు మంగతో రాధ జీవితం గడపటం నానాకష్టమైపోయింది మంత్రసాని వృత్తితో రాధ కొద్దిగా నిలదొక్కుకో గలిగింది. ఆ తరువాత మందుల భీముడి ప్రేమవలలో తన సర్వస్వం ఆ భీముడేనని ప్రేమగుడ్డిదనే సూక్తికి సాక్షిగా జీవితాన్ని గడిపింది. తన సంపాదనంతా వాడికి ధారబోసింది. కాని భీముడికి ఇతర స్త్రీలతో సంబంధముందని తెలిసి కుమిలి పోతుంది. అతను కౌన్సిలరైతే తనకు దక్కడని కౌన్సిలర్ కాకూడదని మొక్కుకుంటుంది. భీముణ్ని దక్కించుకోవటం కోసం, అతనికి తన కూతురు మంగని కట్టబెడదామనే దాక ఆమె గుడ్డి ప్రేమ వెళ్ళింది. ఎంత గుడ్డిగా ఆమె భీముణ్ని ప్రేమించిందో దీనిని బట్టి తెలుస్తుంది. మంగ జీవితాన్ని కాటేసిన భీముడు ఆమెని శాశ్వతంగా వదిలించుకునేసరికి, మంగ జీవితం నాశనమైపోయిందని, భీముడు తనకు దక్కకుండా పోతున్నాడని కుమిలిపోయిన రాధ ఈలోకం నుండి దూరమైపోయింది. నిర్మల ప్రేమ, అమాయకత్వం, నమ్మినవాడికి సర్వస్వం ధారపోసి, జీవితాన్ని అర్పణజేసి, క్రొవ్వొత్తిలా తమ బ్రతుకును అంతం జేసుకొనే ఆడవాళ్ళ జీవితాలకు ప్రతినిధి రాధ.

**అమ్మలు :**

అన్యాయాన్ని, దుర్మార్గాన్ని సహించలేని జీవిత వాసన గల అట్టడుగు వర్గ స్త్రీ.

**బంగారి :**

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

జీవిత ఎత్తు పల్లాల్ని చవి చూసింది. చిన్నచిన్న బడ్డీ కొట్లు నడుపుకునే స్త్రీలలో వివిధ వ్యక్తుల మనస్తత్వాన్ని గ్రహించి మాట్లాడగల నేర్పరితనం, అజమాయిషి, చెయ్యగల నేర్పు పుష్కలంగా ఉంటుంది. ఆ శక్తి బంగారిలో చాల ఎక్కువ. దౌర్జన్యం, దుర్మార్గం కళ్ళముందు జరుగుతుంటే ఎదిరించగల ధైర్యం గూడ ఆమెకుంది.

**ముకుందరావు :**

ముకుందుడికి ఆధునిక కాలంలో ఉండదగిన అన్ని లక్షణాలు ఉన్నాయి. అధికార, రాజకీయ నాయకులతో మంచి సంబంధాలు, పనులు చక్కబెట్టుకొనే నేర్పు, సామర్థ్యం ఉన్నాయి. ముకుందుడు రాసిక్యంలో గూడ తక్కువ్వాడేంగాదు మరదలితో హాయిగా కాలక్షేపం జేస్తున్నాడు. తిమ్మిని బమ్మిని జెయ్యటంలో తన లా పాయింట్లతో బాగా తలబండిపోయాడు. గంగరాజు రాజమ్మ కేసు విషయంలో రాజమ్మ ముందు మూడు వందలిస్తే తను ఇలాంటి చిన్న కేసులు వాదించటం లేదని, అసలు క్రిమినల్ సైడు వెళ్ళటం లేదని నీలిగి, ఆ తరువాత భీముడి సలహాపై రాజమ్మ మరో రెండు వందలు ఇచ్చినాక కేసు విషయంలోకి సరాసరి దిగుతాడు. క్లయింట్స్ దగ్గర డబ్బు గుంజటంలో అవలంభించాల్సిన నక్క జిత్తులన్నీ ఇతనికి బాగా తెలుసు.

బార్ అసోసియేషన్ని అడ్డం బెట్టుకొని జూనియర్ని మేజిస్ట్రేటు అవమానపరచాడనే సాకుతో, ఆ మేజిస్ట్రేటుపై నిరసన తీర్మానాన్ని ప్రతిపాదింప చెయ్యటానికి రంగం సిద్ధంజేసి, చివరికి జిల్లా జడ్జి ద్వారా ముకుందుడు మేజిస్ట్రేటుతో రాజీపడతాడు. తాను అనుకున్న పని సాధించటానికి ఏదో ఒక సాకు వెతుక్కొని మందీ, మార్బలంతో పని సాధించే సత్తా ఉన్నవాడు ముకుందుడు. అందుకే ఇతణ్ణి గురించి భీముడు "మెత్తంగుంటాడేగాని మొఖ్మల్ పులి" అని సర్టిఫికేటు ఇచ్చింది. రావిశాస్త్రి ముకుందుణ్ణి గురించి "జీవితపు విలువలన్నీ రూపాయణాపైసల్లోనే ఉంటాయని ఆ తరువాత ఆయన తెలుసుకున్నారు"[36] అని చెప్పిన మాటలు ప్లీడరు ముకుందుడు వ్యక్తిత్వాన్ని పట్టిస్తాయి. అంతా "పసిడి గలుగువాని బానిస కొడుకులు" అన్న వేమన్న సూక్తి ఈ వాస్తవాన్ని ఇంకా సానబడుతుంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

రాజ్యాంగ, న్యాయ వ్యవస్థలలోని లొసుగుల్ని ఆసరా జేసుకొని, తమ తెలివి తేటలు, తెలివి తేటలకంటే మించిన నక్క జిత్తులతో క్లయింట్స్ని ఎలా మోసగించి ప్లీడర్లు ధనార్జన జేస్తున్నారో తెలుసుకుంటానికి ముకుందుడి పాత్ర ఒక దర్పణంలా ఉపయోగపడుతుంది. తన న్యాయవాద వృత్తి, అనుభవం రావిశాస్త్రి ముకుందుణ్ణి బాగా లోతుగా చూసి మలచటానికి ఉపయోగపడింది. కోర్టుల తతంగం గురించి రావిశాస్త్రి ఆయా సన్నివేశాల కనుగుణంగా పాత్రలను మలచిన తీరు ఆయన అనుభవాన్ని లోక పరిశీలనను తెలియజేస్తున్నాయి.

**చిట్టిబాబు :**

చిట్టిబాబు ముకుందరావు ప్లీడరు దగ్గర జూనియర్గా పనిజేస్తున్నాడు. ఇంతకుముందు అభ్యుదయ వాదిగా ఉండేవాడు. ప్రస్తుతం వయసు ప్రభావంవల్ల, అనుభవంవల్ల డబ్బుమీద అభిమానం ఎక్కువగా పెట్టుకున్నాడు. చిట్టిబాబుకి ప్రభుత్వంతో పోరాడుతున్న సంజకెంజాయ పార్టీతో సంబంధాలు ఏర్పడినప్పుడు చాలా సంతోషించాడు. కాని అనతి కాలంలోనే చిట్టిబాబు పార్టీ రహస్యాలు పోలీసులకందించి పార్టీ నాశనానికి తోడ్పడిన ద్రోహి. ఒక అమ్మాయితో ప్రేమ కలాపం వెలగబెట్టి కాకినాడ దాక వెళ్ళి తిరిగివచ్చిన కామవాంఛాపరుడు.

అవకాశవాదం, ద్రోహబుద్ధి, మోసకారి తనమున్న వ్యక్తి చిట్టిబాబు. ఇంకా ఇందులో హైదర్ ఆలీ, హిమ్మత్ సింగ్, వెంకన్న, పురుషోత్తం, రామారావు, కృష్ణారావు, జాని, ఆదినారాయణ, రాజబాబు, అప్పారావు, పీనుగ్గుమస్తా, రాజభాస్కరరావు, సుందరశివరావు, రాజశేఖర్, శ్రీధరరావు, సుబ్బారావు, పిడతల డాక్టరు, గీరహెడ్డు, రంగడు, సుకుమారరావు, జోగులబాబు, వైకుంఠరావు, రంగస్వామి మొదలైన పురుషపాత్రలు, దమయంతి, పిక్నిక్ కు వచ్చిన సుబ్బలక్ష్మి, వరలక్ష్మి మొదలగు లక్ష్ములు, కనకమ్మ, చిట్టెమ్మ , మంగ, సానమ్మ, తెలికలి మాలక్ష్మి, సరస, కనక మొ॥ స్త్రీల పాత్రలు ఉన్నాయి.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

"'రాజు-మహిషి'లో పేజీల పాత్రలు ముప్పయి రెండూ, పేరాల పాత్రలు ఓ ముప్ఫై, చిన్నా పెద్దా వ్యాసాల పాత్రలు మరో ఏభై వెరశి నూట పన్నెండు దాకా పాత్రలున్నాయి. ఇందులో ఏభైదాక ఆడవాళ్ళున్నారు. అందులో భారీగావున్న వాళ్ళు ఎక్కువ. వారిలో 40 ఏళ్ళ పైబడినవాళ్ళు హెచ్చు. ఇందులో చెప్పబడిన వృత్తుల సంఖ్య పాతిక. చావుల సంఖ్య ఇరవై ఒకటి. అందులో పదిహేను విధానాలున్నాయి. బెంగ చావులు, ఆత్మహత్యలు చెరో మూడు ఉంటే, పోలీసుల చేతుల్లో చావులు, సహజ మరణాలు చెరో రెండున్నాయి" [37] అని శ్రీ వి.వి.న. మూర్తి ఆసక్తితో పరిశీలించి లెక్కలతోసహా పాత్రల్ని చెప్పిన విధం అభినందనీయం.

**4. రాజు-మహిషి నవల - సామాజిక వాస్తవికత :**

ప్రకృతిగతిని, సామాజిక జీవన గమనాన్ని శాస్త్రీయదృష్టితో, అనుభవజ్ఞానంతో అవగాహన జేసుకొని తాత్వికంగా విశ్లేషించుకొనే సామర్థ్యం, నేర్పరితనం, కళాదృష్టి రచయితకవసరం. సరియైన ప్రాపంచిక దృక్పథం లేనప్పుడు, సామాజిక లోతుపాతుల్ని, మంచిచెడుల్ని, ప్రగతి, ప్రతిఘటల్నీ, హేతుబద్ధంగా అంచనా వెయ్యటం కష్టం. వాటిని బేరీజు వేసుకొనే శక్తి కొరవడినప్పుడు అభివృద్ధి కాముకత్వమేదో, ప్రగతి నిరోధకత్వమేదో తెలుసుకోలేని డోలాయమాన పరిస్థితి ఏర్పడుతుంది. దాని వలన రచయిత నాలుగుదారుల కూడలిలో నిలబడినా, తన మార్గమేదో, ఎటువైపు వెళ్ళాలో తెలియని అస్పష్ట గందరగోళ పరిస్థితిని ఎదుర్కోవలసి ఉంటుంది. "ఈనాడు అలాంటి ప్రాపంచిక దృక్పథం గతితార్కిక భౌతికవాద దృక్పథం మాత్రమే. అదే ఈనాడు కళలో సామ్యవాద వాస్తవికతకు జన్మనిచ్చిన దృక్పథం"[38] అని రాల్ఫ్ ఫాక్స్ పేర్కొన్నాడు.

ఏ వ్యక్తి జీవితం సరళరేఖలా ఉండదు. జీవితం ప్రవాహప్రాయమైంది. ఒట్టి బోవటం, ఒడ్డు లారుసుకుపారటం బురద, మురికిమయంగా ఉండటం, స్వచ్ఛత, శుభ్రతతో తేటపడి ఉండటం దాని లక్షణం. రచయిత ఈ మలుపులన్నింటిని, ఎత్తుపల్లాల్ని తన ప్రతిభతో, శాస్త్రీయ అవగాహనతో పట్టుకొని, తన రచనలలో వాటికి

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

యధార్థ స్థానాన్ని కేటాయించగలగటం సామాజిక వాస్తవికత అవుతుంది. అంతర్గత, బహిర్గత, సాంఘికాంశాలని నిస్పక్షపాతంగా నిజాయితీగా వివరిస్తూ వాటి నేపథ్యాన్ని పరిణామక్రమాన్నికూడా విశదం చెయ్యాలి.

ఒకొకసారి సవ్యంగా ఉన్న వాతావరణమంతా హఠాత్తుగా అడ్డదిడ్డంగా, దుర్మార్గంగా, దౌర్జన్యకరంగా, అసాంఘికంగా, వ్యాపార విషసంస్కృతీపరంగా మారుతుంది. అలా మారటానికి దారితీసిన పరిస్థితులేమిటి? ఏ భూమిక ఆ వాతావరణం అలా కలుషితం కావటానికి దోహదపడిందో విపులంగా వివరించటం, వీలైతే దాని పరిహారానికి మార్గాన్ని సూచించగలగటం సామాజిక వాస్తవికత అవుతుంది. ఆ పరిస్థితుల అస్తిత్వ క్రమ ప్రదర్శన నూతన చైతన్యానికి దారి తీస్తుంది. అంతేగాని ఉన్నదున్నట్లుగా ఫొటో తీయటం, రికార్డు చెయ్యటం, క్యాలెండర్లాగా, లేక దస్తావేజులాగ పేర్కొనటం సామాజిక వాస్తవికతకాదు. ఉన్న పరిస్థితికి అద్దం పట్టడంతోటే రచయిత బాధ్యత నెరవేరినట్లుగాదు. సమాజపరంగా ఉన్న పాత్రల్ని యథాతథంగా వర్ణించటంతోపాటు ఆ పాత్రలు ఏ సామాజిక వాతావరణంలో ఏ ప్రాపంచిక పరిణామక్రమంలో మంచికో చెడుకో ఎందుకు అలా మలచబడ్డాయో కూడా రచయిత విశ్లేషించగలగాలి. నూతన అభ్యుదయ కాముకమైన, చైతన్యవంతమైన సామాజిక నిర్మాణానికి తోడ్పడేదే 'సామాజిక వాస్తవికతావాదం'గా మనం గుర్తించాలి. ఈ భావజాలాన్ని రావిశాస్త్రి తన నవలల్లో వ్యాపింపజేశారు.

అస్తవ్యస్తంగా, వర్గ, వర్ణమయంగా ఉండి, ధనిక, పేద వర్గాల నడుమ దూరాన్ని రోజురోజుకు ఇంకా పెంచుకుపోతున్న నేటి సామాజిక వాతావరణాన్ని రావిశాస్త్రి వాస్తవికంగా తన నవలల్లో చిత్రీకరించటమేగాదు, వాటి మూలాలని, తత్పర్యవసానాన్ని గూడా వివరించి, అసంఖ్యాక పేద ప్రజల పక్షాన అరుణోదయంలా నిలిచారు. సామాజిక వాస్తవిక ధోరణిలేని రావిశాస్త్రి నవల లేదు. అల్పజీవి, రాజు-మహిషి, రత్తాలు-రాంబాబు, మూడు కథల బంగారం, ఇల్లు నవలల్ని సామాజిక స్పృహతో తొణికిసలాడుతాయి.

రాజు - మహిషీ రావిశాస్త్రి నవలల్లో చాలా విలక్షణమైంది. రావిశాస్త్రి ఒక ప్రణాళిక ప్రకారం ఇరవై రెండు అధ్యాయాల్లో ఈ నవలేతి వృత్తాన్ని నడిపించారు.

అయినప్పటికీ ఇంకా ఇది అసంపూర్ణ నవలే. కొంత మేరకు ఉపన్యాసాలు, వర్ణనలు అధికంగా కనిపించినా నడుస్తున్న సామాజిక జీవన పోకడలను విస్తృతంగా వర్ణించిన నవల. చిన్న చిన్న కథల సమాహారంగా సాగింది దీనిలోని ఇతివృత్తం స్వార్థం, ధనదాహం, రాజకీయాధికారం కోసం వెంపర్లాడటం - ఇలా వీటి స్వభావాన్ని తెలియజేయడం కోసం రావిశాస్త్రి కొన్ని పాత్రలను ఆశ్రయించి, నవలేతి వృత్తాన్ని నడిపించి, సామాజిక నిజ స్వరూపాన్ని బట్టబయలు చేశారు.

దీనిలో అధిక భాగం కథ మరో దృక్కోణం నుండి చూస్తే ప్రేమ వ్యవహారాన్ని ఆసరా జేసుకొని నడిచింది. ఇంకా రాజకీయాధికారంతో డబ్బు సంపాదన దృష్టిపై కథ నడిచింది. న్యాయవ్యవస్థ లొసుగుల్ని బహిర్గతంజేస్తూ న్యాయ పరిరక్షకులలో కూడా కుల, మతాతత్వాలెలా నుడుస్తాయో, తద్వారా న్యాయస్థానానికి కొచ్చిన వాణ్ని కాటికెలా నడిపిస్తారో రావిశాస్త్రి చూపించారు. ఉద్యోగభద్రత కోసం కప్పదాటుడు నాటకాలెలా కొనసాగుతాయో వివరించారు. అయితే ఇంతటి సామాజిక వక్రగమనంలో గూడ మానవత్వం చావలేదని, మరుగునబడలేదని, మధ్యతరగతి మందహాసంలో ఇంకా బ్రతికే ఉందని గూడ ఆయన ఈ నవలా నడకలో పొందు పరచారు. అధ్యాయం, అధ్యాయానికి కథని రకరకాల మలుపులు తిప్పుతూ పాఠకుల్లో ఉత్సాహం, ఉత్సుకతను ప్రేరేపించారు. తన స్వార్థం కోసం, తన బ్రతుకు స్థిరత్వం కోసం రక్తం పంచుకుపుట్టిన అక్క చావాలని మనసార కోరుకుంటమే గాదు, దేవతలకు కూడ మొక్కుకునే చెల్లి ఉంటుందనే కఠోర సత్యాన్ని రాజమ్మ పాత్ర ద్వారా శాస్త్రి తెలియజేశారు. వింటామేగాని రాజమ్మ లాంటివారుగూడ ఉంటారని ఆలోచించం. తన అస్తిత్వం కోసం ఎవరు ఏమైపోయినా పట్టించుకోని జీవితాలు వీరివి. ఈ స్వభావం సమాజానికొక హెచ్చరిక లాంటిది. అంతటి దుష్ట స్వభావంతో రాజు జీవితంలో ప్రవేశించిన రాజమ్మ అతని ఆర్థిక సామాజిక, జీవన క్రమంలో పెనుమార్పులు కలిగించింది. ఏ సూత్రం మీద సమాజం నడుస్తుందో తెలిసిన రాజమ్మ రకరకాల వ్యాపారాలతో దోపిడి మార్గంలో రాజును ముందుకు నడిపించింది. ఆర్థిక స్థితిలో మార్పు వచ్చినా రాజమ్మ స్వభావంలో మార్పేమి లేదు. కాబట్టే చిన్న కారణానికే కమ్మలింటి రాజుతో తగువుపెట్టుకొని, అతనిని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

చితకబాది కోర్టుకెక్కింది. అంటే తన మార్గానికి అడ్డు వచ్చిన వాళ్ళని సహించలేని తత్వం రాజమ్మది.

ఇంకా రంగారావు, పద్మజ ఆస్తికోసం ఆమెపై నకిలీప్రేమ ప్రదర్శించటం, బంట్రోతు కుర్రాడితో శ్యామల ప్రేమాయణం, విశ్వమోహిని ఆమె భర్త మధ్య సాగిన అహంకారం, ప్రేమవృత్తాంతం, మందుల భీముడికి, రాధకి మధ్య సాగిన ప్రేమాయణం, ప్లీడరు ముకుందుడు మరదలితో సాగించిన ప్రేమకథ, చిట్టిబాబు కామ ప్రేమయాత్ర, రాజమ్మ రాజుతో పెళ్ళికాకముందు సాగించిన ప్రేమ జీవితం, బంగారి తన భర్త పోయాక సాగించిన ప్రేమజీవితం, కాలి బూడిదైపోయిన సరస ప్రేమాయణ జీవితం, హెడియా రకరకాల ప్రేమ వ్యవహారం, జిల్లా జడ్జి శ్రీధరరావు చిన్నమామ కూతుర్ని గాకుండ పెద్దమామ కూతురి పెళ్ళి ప్రేమ వృత్తాంతం, గిరిజ, ప్రసాద్ ల స్వచ్ఛమైన ప్రేమ, శాంతమ్మ భర్తతో గడిపిన అన్యోన్య దాంపత్య ప్రేమ జీవితం - ఇలా ఈ నవల కథంతా ఈ ఉపరితలాంశాలపై నడిచినా వీటికి పునాది స్వార్థం, ధనదాహం, అధికార, రాజకీయాకాంక్షలే, కొన్ని మినహాయింపులు తప్ప.

రంగారావు పద్మజని ఆమె డబ్బుని చూసి, ఆమె తండ్రి రాజకీయ అధికారాన్ని జూసి ప్రేమించినట్లు నటించాడు. మందుల భీముడు కాళ్ళ రాధని తన సుఖం కోసం, ఆమె ఆర్థిక వెసులు బాటు తనాన్ని, తన స్వార్థానికి ఉపయోగించు కోవటం కోసం ప్రేమించాడు. జిల్లాజడ్జి శ్రీధరరావు చిన్నమామ కూతుర్ని కాదని పెద్ద మామకూతుర్ని పెళ్ళి జేసుకుంటానికి కారణం అధికారం, రాజకీయ ఎదుగుదల కోసం. చినమామ కూతురు వ్యాధితో చనిపోవటం అతనికి ఆమె అడ్డు తొలగినట్లయింది. ఎవరి వల్ల ప్రయోజనం ఉందంటే వాళ్ళ వైపు వొంగే ప్రేమ హెయాది. భర్త పోయాక జీవితంలో నిలదొక్కుకోవడం కోసం బంగారి చాల మందితో ప్రేమవొలకబోసింది- ఈ ప్రేమంతా గూడ స్వార్థంతో, డబ్బు ఆశతో నడిచిందేగాని ఆత్మీయ మానవ సంబంధాలతో గాదు. ఈ తీరున వాళ్ళ ప్రవర్తనల ద్వారా వాస్తవికంగా వెల్లడిజేసి రావిశాస్త్రి సామాజిక బాధ్యతని గుర్తెరిగిన రచయితగా మిగిలారు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

పద్మజ తనకు దక్కకుండా పోతుందని తెలిసే సరికి ఆమెని చంపాలనేంత కోపం వస్తుంది రంగారావుకి. ఆమెను ప్రేమిస్తున్నాడని తెలిసిన ప్రసాద్ కి చిక్కుల్లో పడేయాలనే రాజమ్మపై ఉసిగొలిపి, కేసులో ఇరికించింది. దీనికంతటికి కారణం పద్మజ వెనకున్న ఆస్తి, ఆమె తండ్రి రాజకీయ వారసత్వం తనకు దక్కకుండా పోతుందనే దుగ్ధ. రంగారావు ఇంతటి స్వార్థ బుద్ధితో ఉంటే, ఆయనకి శిక్షణనిచ్చిన మందుల భీముడెంతటి దుర్మార్గ బుద్ధితో ఉంటాడో ఊహించుకుంటేనే భయమేస్తుంది. ఇంతటి దుర్మార్గ స్వభావుడు గాబట్టే, తన స్టేటస్ పెరిగి కౌన్సిలరైనాక రాధని విడిచి పెట్టటమేగాదు అంతకు ముందే మంగజీవితాన్ని కూడ కాలేసిన కుటిలుడు. అంటే తనకవసరమున్నంత వరకు సంబంధాలు కొనసాగించుకొని తన పబ్బం గడిచాక, ఒడ్డెక్కాక నట్టేట ముంచే నీచులున్న సమాజంలో ఉన్నాం గనుక జాగ్రత్తగా మసలుకోమని రావిశాస్త్రి హితవు చెప్తున్నారు.

పెద్ద పెద్ద కబుర్లు చెప్పేవారంతా గూడ కులాలు, మతాలు వచ్చే సరికి గప్చుప్ ఎవరి దోవనవాళ్ళు వెతుకుతుంటారేగాని, వీసమెత్తైన అటు, ఇటు బెసగరు. పురుషోత్తం గూడ మానవతాదృష్టితో తన బంట్రోతగా కుర్రాణ్ణి చదివిస్తాడే గాని, అదే కుర్రాడు తన కుమార్తెని ప్రేమిస్తే సహించలేకపోతాడు అతణ్ణి పెళ్ళి జేసుకుంటానని కూతురు శ్యామల మొరపెట్టుకున్న ఆలకించకపోగా ఆ కుర్రాణ్ణి చంపించిన నీచుడు. ఇది వర్ణాన్ని పరిహరించలేని వర్గ సమాజం. కులాల అంతరాన్ని చదువు, సంస్కారంతో తగ్గించలేని సమాజం. ఆర్థిక ఉన్నతత్వంగూడ కులాల మధ్య అడ్డుగా నిలిచే కాలం, చిన్న చిన్న కులాల వాళ్ళని తమ ధన, అధికార, రాజకీయ అండతో అంతం జేసే కాలం. ఈ వృత్తాంతం క్రీస్తుపూర్వానిది కాదు, స్వాతంత్ర్యం సిద్ధించినాక జరిగింది.

వ్యాపార, రాజకీయాధికార సంస్కృతికి అలవాటు బడ్డాక, ఏ నైచ్యానికైన సిద్ధపడతారేగాని, వెనుదిరికి చూడటం ఉండదు. ఈ వాస్తవాన్ని రావిశాస్త్రి మందుల భీముడు, చైర్మన్ భీమసేనరావు పాత్రల ద్వారా విశదం చేశారు. అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో ఉద్యోగియైన భీమసేనరావు విశ్వమోహిని సలహాలతో పెద్ద వ్యాపారస్తుడుగా ఎదగటమేగాదు, మున్సిపల్ చైర్మన్ గా స్థిరపడి పోవటం వెనుక ఎన్నో మెట్ల చరిత్ర

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

ఉంది. పచ్చి మోసకారి, స్త్రీలోలుడైన కౌన్సిలర్ భీముడు, రాజకీయపదవితో ఎన్నో దుర్మార్గులు చేస్తాడు. రాజమ్మ లాంటి తనను నమ్మిన వాళ్ళను మోసం చెయ్యటానికి కూడ వెనుకంజవెయ్యడు. ఈ వృత్తిలో ఉన్నవారి నుండి నీతి, నిజాయితీ ఆశించటమంటే గొంగళిలో తింటూ వెంట్రుకలు వచ్చాయన్న సామెతగా ఉంటుంది. సిగ్గు, లజ్జా విడిచిపెట్టి, ధన సంపాదన, స్వార్థబుద్ధే ధ్యేయంగా ఎదిగిన పరమ దుర్మార్గుడు భీముడు. ఇలాంటి దుర్మార్గులు తమ బిడ్డల్ని గూడ ఆదోవలోనే ఎదగాలని ఆకాంక్షిస్తారు. అందుకనే రంగారావు పద్మజ వెంటబడింది. ఫ్యాక్టరీలో రామారావుతో స్నేహాన్ని మానుకొని, దొంగతనం కేసుని మాఫీ చేయించుకొని, యాజమాన్య తొత్తుగా రంగారావు మారింది గూడ తండ్రి భీముడి వల్లే. ఈ స్వభావం ఒక భీముడిలోనో, రంగారావులోనో గాక సమాజమంతా విస్తరించిందని జాగరూకతతో మెలగాలనే హితవుని శాస్త్రి అందించారు.

కండ బలంతో, నోటి దురుసుతో రాజమ్మ, గంగరాజు వాళ్ళ పరివారం కమ్మలింటి రాజుపై తిరగబడి, చితగ్గొట్టి, అతన్ని ఆసుపత్రి పాలుజేయడం గూడ వ్యాపార సంస్కృతిలో భాగమే.

ప్లీడరు ముకుందరావు, చిట్టిబాబు, రంగస్వామి, సూర్యచంద్రరావు, జిల్లా జడ్జి శ్రీధరరావు, మేజిస్ట్రేటుల మధ్య సాగిన గంగరాజు-రాజమ్మల కేసు వ్యవహారం కోర్టుల్లో సాగే న్యాయవ్యవహార లొసుగుల్ని, నాయ్యమూర్తులకీ, న్యాయవాదులకీ మధ్య ఉండే రాజకీయాభిప్రాయ భేదాలు, కుల, శాఖ, వర్గ, ముఠా భేదాల వల్ల సామాన్యులు నలిగిపోయి, నష్టపోయే విధానాన్ని బట్టబయలు జేసింది. తమ తెలివి తేటలతో, కుహనా ఎత్తుగడలతో కేసుల్లో చిక్కుకొని, కోర్టులకొచ్చేవాళ్ళని ఎలా పీల్చిపిప్పి చేస్తారో గూడ తెలియజేస్తుంది.

నానాటికి మానవ విలువలు దిగజారిపోతున్న సమాజంలో గిరిజ, శాంతమ్మ, భవాని శంకర ప్రసాదు (కమ్మలింటిరాజు) లాంటి మంచి మనుషులు లేకపోలేదు. ప్రసాదు తన ప్రాణాల్ని గూడ లెక్కచెయ్యకుండా సాన్నిహిత్యం లేని పద్మజని పాముల

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

బారి నుండి రక్షించటం, ఒకసారి పరిచయమైన ప్రసాదుకి, ఇంట్లో డబ్బు ఉండి కూడ తన తల్లి పాతిక రూపాయలు సహాయం చెయ్యకపోవటం వల్ల, అవతలి వ్యక్తి మరణించిన ఉదంతంతో చలించి పోయిన మానవత్వమున్న గిరిజ వృత్తాంతం - ఇంకా మానవత చావని సామాజిక జీవనానికి ఉదాహరణలు. నిండు మానవత్వంతో, కరుణార్ధహృదయంతో జీవితాన్ని గడిపిన శాంతమ్మ సమాజానికి ఆదర్శప్రాయులు.

ఏనాడు సమాజం పరమ దుర్మార్గంగానో ప్రబల కారుణ్యంతోనో నిండి ఉండదు గాబట్టి ఈ మిశ్రమ జీవితాలు మనకు తారస పడటం సహజత్వమే. ఈ మంచి చెడుల అనుభవాన్ని విశ్లేషించుకొని మంచి మార్గం వైపు మళ్ళటం మానవత్వమున్న వారి లక్షణం.

డబ్బుమదం, స్వార్ధం, రాజకీయ అధికార జులుం వల్ల మధ్యతరగతి, అట్టడుగుప్రజల జీవితాలు ఎలా అర్ధంతరంగా నలిగిపోతున్నాయో, అన్యోన్యంగా మెలగవలసిన దంపతుల మధ్య అహంకారం వల్ల, సంసారాలెలా నాశనమైపోతున్నాయో, ప్రేమ, స్నేహం, విశ్వాసాల స్థానంలో కుల, కుటిలత్వం, స్వార్థం ఎలా గూడు కట్టుకుంటుందో, వ్యాపార విష సంస్కృతి వల్ల మానవతా విలువలెలా ధ్వంసమైపోతున్నాయో, న్యాయశాస్త్ర తెలివితేటలు, ఎత్తుగడలు వ్యక్తిగత భేషజాల వల్ల సామాన్యులెలా నలిగిపోతారో కూడ ఈ నవలా చిత్రణలో విశదం చెయ్యటం జరిగింది. స్వాతంత్ర్యానంతర సామాజిక వాతావరణాన్ని, విస్తరిస్తున్న అమానవీయ సంస్కృతిని శాస్త్రి ఈ నవలల ద్వారా విశదం జేసారు. మానవ సంబంధాలలో వస్తున్న దిగజారుడు విధానాన్ని ఆయన వాస్తవికంగా చిత్రీకరించారు.

ఉపన్యాస ధోరణిని, వర్ణనాత్మక విధానన్ని కొంచెం తగ్గించి, పద్మజ ఆదివారం కాలేజీకి వెళ్ళినట్లు చెప్పకుండ ఉండవలసింది. అట్టడుగు జీవితాల నుండి సాంఘిక ఎదుగుదల సూత్రం తెలిసికొని, కొంతమేరస్థిరపడిన వాళ్ళ గురించి, మధ్యతరగతి, ఉన్నత వర్గం వాళ్ళ గురించి విశ్లేషించారేగాని, సాధారణ ప్రజల గురించిగాని, అట్టడుగు, శ్రామిక వర్గ పాత్రల గురించిన వర్ణన గాని దీనిలో పెద్దగా లేదు.

## 5. ముగింపు :

ఈ రాజు-మహిషీ నవల సర్వకాలికం. ఇందలి ఇతివృత్తం నేటికి మన చుట్టూ ఉన్న సమాజంలో దర్శనమిస్తుంది. అప్పటివరకు దిగువ మధ్యతరగతిలో ఉండి, కాస్త దానం సంపాదించగానే ధనవంతుల సరసన చేరి, వారికి వత్తాసు పలికే వ్యక్తులు కోకొల్లలు. సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తే గాని ఇంత గొప్ప నవల రాయడం సాధ్యంకాదు. మన సమాజ నిర్మాణంలోని లోపాలు వ్యక్తుల జీవితాలను, తద్వారా వ్యవస్థలను ఇబ్బందులకు గురిచేస్తున్న వైనాన్ని రావిశాస్త్రి ఈ నవలలో వాస్తవికంగా వివరించారు. ఈ నవలలోని ప్రతిపాత్ర సామాజిక గమనంలో మనకు కనిపిస్తుంది. మన సమాజం మంచి చెడుల కలయిక. భవాని శంకర ప్రసాద్ వంటి మంచివారితోపాటు తమ స్వార్థం కోసం ఎదుటివారి జీవితాలను బలిపెట్టే కౌన్సలర్ భీముడు వంటి వారు కూడా మన ప్రక్కనే ఉంటారని, మనం అటువంటి వారిని గుర్తించి, జాగ్రత్తగా మసులుకోవాలని రావిశాస్త్రిగారు ఈ నవల ద్వారా హితబోధ చేశారు.

## 6. పాద సూచికలు :

1. రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సాగరం - పు. 642, 643
2. ఇదే - పు. 662
3. ఇదే - పు. 683
4. ఇదే - పు. 715
5. వల్లంపాటి వెంకట సుబ్బయ్య - నవలాశిల్పం - పు.32
6. రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సాగరం - పు. 619
7. ఇదే - పు. 622
8. ఇదే - పు. 621
9. ఇదే - పు. 722
10. ఇదే - పు. 662
11. ఇదే - పు. 620
12. ఇదే - పు. 622

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

13. ఇదే - పు. 647
14. ఇదే - పు. 655
15. ఇదే - పు. 655
16. ఇదే - పు. 655
17. ఇదే - పు. 655
18. ఇదే - పు. 655
19. ఇదే - పు. 715
20. ఇదే - పు. 638, 639
21. ఇదే - పు. 639
22. ఇదే - పు. 639
23. ఇదే - పు. 639
24. కొడవటిగంటి కుటుంబరావు - కళలు-శాస్త్రీయ విజ్ఞానం- పు.158
25. రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సాగరం - పు. 642
26. ఇదే - పు. 652
27. ఇదే - పు. 691
28. దేవరకొండ బాలగంగాధర తిలక్ - అమృతం కురిసిన రాత్రి - పు. 78
29. రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సాగరం - పు. 711
30. ఇదే - పు. 611
31. రాచకొండ విశ్వనాథ శాస్త్రి - రాజు - మహిషీ - పు. 217
32. రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సాగరం - పు. 676
33. ఇదే - పు. 679
34. రాచకొండ విశ్వనాథ శాస్త్రి - రాజు - మహిషీ - పు. 110
35. రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సాగరం - పు. 640
36. రాచకొండ విశ్వనాథ శాస్త్రి - రాజు - మహిషీ - పు. 212
37. వి.వి.న. మూర్తి - జూలై - 30- పు. 159

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

38. వల్లంపాటి వెంకట సుబ్బయ్య - నవల- ప్రజలు- పు. 78

## 7. ఉపయుక్తగ్రంథాలు :


1. కుటుంబరావు కొడవటిగంటి - కళలు - శాస్త్రీయ విజ్ఞానం, వి.ర.సం. ప్రథమ ముద్రణ, 1969
2. నరసింహారావు అత్తలూరి(సం) - జూలై-30, అరుణ పబ్లిషింగ్ హౌస్ , 1982
3. బాలగంగాధర తిలక్ దేవరకొండ - అమృతం కురిసిన రాత్రి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, ఫిబ్రవరి, 2006
4. విశ్వనాథ శాస్త్రి రాచకొండ - రాజు - మహిషీ, రాచకొండ ప్రచురణలు, జూలై, 1994
5. విశ్వనాథ శాస్త్రి రాచకొండ - రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సాగరం, మనసు ఫౌండేషన్, బెంగుళూరు, జూలై, 2007
6. వెంకట సుబ్బయ్య వల్లంపాటి - నవల - ప్రజలు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ , ప్రథమ ముద్రణ, ఫిబ్రవరి, 1992
7. వెంకట సుబ్బయ్య వల్లంపాటి - నవలాశిల్పం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ , ద్వి. ముద్రణ, 1994
8. శ్రీకృష్ణ తాటి - రావిశాస్త్రి నవలానుశీలన, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రథమ ముద్రణ, జనవరి 1997